

కొనుగోళ్లకు సన్నద్ధం!





ధాన్యం కొనుగోలు కేంద్రం (ఫైల్)

- వానాకాలం వడ్ల సేకరణకు ప్రణాళిక
- జిల్లాలో 180 కేంద్రాల ఏర్పాటు చేసే యోచనలో అధికారులు
- 2.05 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లకు అంచనా

జనగామ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో వానాకాలం వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులు కసరత్తు పూర్తిచేశారు. జిల్లావ్యాప్తంగా ఈ సీజన్‌లో దిగుబడి అయ్యే ధాన్యం, సేకరణ కేంద్రాల ద్వారా కొనుగోలు చేసే ధాన్యం, అందుకు తగ్గ ఏర్పాట్లకు సంబంధించిన యాక్షన్ ప్లాన్‌ను అధికారులు ఇటీవల సిద్ధం చేసుకున్నారు. మరో 15 రోజుల నుంచి వానాకాలం వరి కోతలు ఊపందుకోనున్నందున అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం అయ్యారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, కేంద్రాల్లో అవసరమైన వసతుల కల్పన, నిర్వాహకులకు శిక్షణ వంటి అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోళ్లు సజావుగా సాగేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా మరో పది, పదిహేను రోజుల్లో వరి కోతలు ప్రారంభం అవుతుండడంతో కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టాలని యంత్రాంగం నిర్ణయించింది. జిల్లాలో గత వానాకాలం వచ్చిన దిగుబడి, సేకరణను బట్టి ఈ ఏడాది దిగుబడిని అంచనా వేసుకొని అందుకు తగ్గట్లుగా కొనుగోళ్ల కోసం ఏర్పాట్లు చేశారు.

జిల్లావ్యాప్తంగా 180 కొనుగోలు కేంద్రాలు

వానాకాలం వడ్ల కొనుగోలు కోసం జిల్లావ్యాప్తంగా 180 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. జిల్లాలోని 12 మండలాల పరిధిలో ఐకేపీ ఆధ్వర్యంలో 94, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 84, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో 2 కేంద్రాలను తెరవనున్నారు. గత ఏడాది వానాకాలం సీజన్‌లో 177 కేంద్రాలను ఏర్పాటు చేయగా ఈ ఏడాది 180 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ఈ ఏడాది వానాకాలం సీజన్‌లో 2.10 లక్ష ఎకరాల్లో వరి సాగు అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. కానీ ఈ సీజన్‌లో వరి సాగు విస్తీర్ణం కొంతమేర తగ్గింది. సాగు సమయంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడడంతో సాగుకు రైతులు పెద్దగా ముందుకు రాలేదు. దీంతో ఈ సీజన్‌లో కేవలం 1.50 లక్షల ఎకరాలకే వరి సాగు పరిమితమైనట్లు అధికారులు చెబుతున్నారు. కాగా.. ఈ సీజన్‌లో మొత్తంగా 4.74 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని అధికారులు అంచనా వేశారు. ఇందులో 3.29 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డురకం, 1.45 లక్షల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం వస్తుందని భావిస్తున్నారు. కాగా.. ఇందులో 2.05 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు వస్తుందని అంచనా వేస్తున్నారు. సన్నరకం ధాన్యాన్ని బియ్యం చేసి అమ్ముకునేందుకు రైతులు మొగ్గు చూపే అవకాశం ఉంది. దీంతో కొనుగోలు కేంద్రాలకు సన్నరకం ధాన్యం వచ్చే అవకాశం తక్కువేనని అధికారులు భావిస్తున్నారు. కాగా.. ఈ సీజన్ నుంచి సన్నరకం ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో రైతులు సన్నరకం ధాన్యాన్ని కేంద్రాల్లో అమ్ముకుంటారా.. మరాడించి బియ్యంగా మార్చి అమ్ముకుంటారా అన్నది చూడాలి.

దసరా తర్వాత కేంద్రాల ప్రారంభం

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను దసరా తర్వాత ప్రారంభించాలని అధికారులు భావిస్తున్నారు. జిల్లాలో పలుచోట్ల ఎడగారు పంట కోతలు జరుగుతున్నాయి. ఈ ధాన్యాన్ని మార్కెట్లలో, మిల్లర్ల వద్ద రైతులు అమ్ముకుంటున్నారు. జిల్లా మొత్తంగా ఎడగారు ధాన్యం సుమారు 15 వేల మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కోతలు మరో పది రోజుల్లో పూర్తి కాగా.. ఆ తర్వాత వానాకాలం కోతలు ప్రారంభం కానున్నాయి. దసరా తర్వాత కోతలు ఊపందుకోనున్నాయి. దీంతో దసరా పండగ తర్వాత కేంద్రాలను తెరవాలని అధికారులు ఆలోచనలో ఉన్నారు.

సజావుగా ధాన్యం కొనుగోళ్లు

- రోహిత్‌సింగ్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) కలెక్టర్, జనగామ



కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ఆదేశాలతో జిల్లాలో వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేశాం. ఈ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోళ్లు సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లాలోని 12 మండలాల పరిధిలో 180 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని నిర్ణయించాం. కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చి దసరా తర్వాత కేంద్రాలను తెరవాలని భావిస్తున్నాం.

51.27 లక్షల గన్నీ సంచులు అవసరం



ధాన్యం కొనుగోలు కోసం 51.27 లక్షల గన్నీ సంచులు అవసరం అవుతాయని అధికారులు అంచనా వేశారు. ఇందులో పాత గన్నీలు 23.58 లక్షలు కాగా కొత్తగా 27.68 లక్షల గన్నీలు అవసరం అవుతాయని భావిస్తున్నారు. కాగా.. ప్రస్తుతం 9.32 లక్షల గన్నీలు మార్కెటింగ్ శాఖ వద్ద అందుబాటులో ఉండగా మిల్లర్ల వద్ద ఉన్న మరో 41.94 లక్షల గన్నీలను తెప్పించనున్నారు. దీనితో పాటు ధాన్యం కొనుగోలుకు 5400 టార్పాలిన్లు, 360 మాయిశ్చర్ మిషన్లు, 360 ఎలక్ట్రానిక్ కాంటాలు, 360 ప్యాడీ క్లీనర్లు అవసరం అవుతాయని అంచనా వేశారు.

ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

- చీఫ్ ఎలకోర్టల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

జనగామ రూరల్, సెప్టెంబరు 24:ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ ఎలకోర్టల్ అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల కార్యాలయం నుంచి చీఫ్ ఎలకోర్టల్ అధికారి మంగళవారం అన్ని జిల్లా ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జనగామ కలెక్టరేట్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చీఫ్ ఎలకోర్టల్ అధికారి సుదర్శన్‌రెడ్డి వీసీ ద్వారా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా నూతన ఓటరు నమోదు కార్యక్రమంపై చేపట్టిన ఇంటింటా సర్వే పని తీరు చాలా మెరుగుపడిందని, ఇప్పటికి వరకు 90 శాతం సర్వే పూర్తయిందని తెలిపారు. సెప్టెంబరు 28 నాటికి ప్రతీ పోలింగ్ కేంద్రం పరిధిలో బూత్ స్థాయి అధికారుల ద్వారా ఇంటింటి సర్వే 100 శాతం పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ప్రక్రియ, డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురణ అక్టోబర్ 29 లోపు పూర్తి చేయాలని సీఈవో అధికారులను ఆదేశించారు. ప్రతీ ఓటరుకు ఓటు హక్కుపై అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయిలో స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో బీఎల్‌వోలు ప్రతీ ఇంటిని సందర్శించి ఓటరు జాబితాకు సంబంధించిన మార్పులు, చేర్పుల గురించి ఓటర్లకు వివరించాలన్నారు. మరణించిన ఓటర్లను తొలగించడం, ఓటరు గుర్తింపు కార్డుకు సంబంధించి సరిగా లేని ఫొటోలను సేకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు నమోదుకు అన్ని చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

రూ 5.67కోట్ల సీఎంఆర్

ధాన్యం పక్కదారి!

- మిల్లర్‌పై క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశం
- రెవెన్యూ రికవరీ యాక్ట్ అమలు చేయాలన్న కలెక్టర్
- మిల్లర్ ఆస్తుల లావాదేవీలను నిలిపి వేయాలని సబ్ రిజిస్ట్రార్లకు లేఖ

దేవరుప్పుల, సెప్టెంబరు 24: కస్టమ్ మిల్లింగ్ కోసం కనీస మద్దతు ధర కింద ప్రభుత్వం ద్వారా వరి ధాన్యం సేకరించి పక్కదారి పట్టించిన రైస్ మిల్ యజమానిపై క్రిమినల్ కేసు నమోదుకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశించారు. సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. జనగామ జిల్లా దేవరుప్పుల మండలం మన్‌పహాడ్ గ్రామంలోని శ్రీసాయిరాం మోడ్రన్ బీన్నీ రైస్ మిల్ యజమాని పల్లా చంద్రశేఖర్‌రెడ్డి 2022-23 రబీ, ఖరీఫ్ 2023-24 సీజన్‌లలో కనీస మద్దతు ధర కింద సేకరించిన 1987.560మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని ప్రభుత్వానికి బియ్యం పంపిణీ చేయడానికి దింపుకున్నారు. ఆ ధాన్యాన్ని బియ్యం పట్టి 143.038మెట్రిక్ టన్నులు మాత్రమే ప్రభుత్వానికి పంపిణీ చేశారు. దీంతో ఈ నెల 12న కొడకండ్ల డిప్యూటీ తహసీల్దార్ దేవా(పౌరసరఫరాలు) రైస్ మిల్లును తనిఖీ చేయగా రూ. 5.67కోట్ల విలువైన 1774.071మెట్రిక్ టన్నుల వరి ధాన్యం నిల్వలు లేవని తేలింది. అట్టి వరి ధాన్యాన్ని దారి మళ్లించి ఉంటాడని డీటీ దేవా ఇచ్చిన నివేదిక ప్రకారం కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ఆదేశాల ప్రకారం రైస్ మిల్లర్ చంద్రశేఖర్‌పై క్రిమినల్ కేసు నమోదుకు ఆదేశించారు.దేవరుప్పుల పోలీసులకు జిల్లా పౌరసరఫరాల డీఎం అతిరామ్ ఫిర్యాదు చేశారు. అదే విధంగా మిల్లు యజమాని, అయన కుటుంబ సభ్యుల పేరిట ఉన్న ఆస్తులను గుర్తించి, రెవెన్యూ రికవరీ యాక్ట్‌ను ప్రారంభించాలని దేవరుప్పుల తహసీల్దార్ హుస్సేన్‌ను ఆదేశించారు. అంతే కాకుండా కుటుంబ సభ్యుల పేరిట ఉన్న ఆస్తులపై ఎటువంటి లావాదేవీలను అనుమతించవద్దని జిల్లా సబ్ రిజిస్ట్రార్‌లకు లేఖ రాశారు.

మర్డర్ ఆరోపణలపై 'యూటర్న్'

- మొదట తనతో రాములు మర్డర్‌కు కొమ్మూరి ప్లాన్ చేశారన్న శ్రీనివాస్‌రెడ్డి
- డీసీపీకి ఫిర్యాదు ఇచ్చి.. తెల్లారే సరికి మాట మార్చి వీడియో రిలీజ్
- జనగామ కాంగ్రెస్‌లో పరిణామాలపై విస్తృత చర్చ

జనగామ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): జనగామ కాంగ్రెస్‌లో సోమవారం బయటపడ్డ హత్యాయత్నం ఆరోపణల అంశం 'యూటర్న్' తీసుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మునిసిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కంచె రాములు హత్యకు కొమ్మూరి తనతో ప్లాన్ చేశారంటూ మాట్లాడిన కాంగ్రెస్ పార్టీకే చెందిన నేత రావుల శ్రీనివాస్‌రెడ్డి తెల్లారే సరికి స్వరం మారారు. డీసీపీకి ఇచ్చిన ఫిర్యాదు, సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు అవాస్తవాలంటూ మంగళవారం ఓ వీడియోను విడుదల చేశారు. తనను చంపడానికి కొమ్మూరి ప్లాన్ చేశారంటూ కంచె రాములు సోమవారం డీసీపీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. డీసీపీకి ఫిర్యాదు చేసే సమయంలోనూ కంచె రాములు, ఇతర కాంగ్రెస్ నేతలతో శ్రీనివాస్‌రెడ్డి కలిసే ఉన్నారు. హత్యకు సంబంధించి తనతో ప్రతాప్‌రెడ్డి ప్రస్తావించినట్లుగా ముందునుంచీ చెబుతూ వస్తున్నారు. ఇదే క్రమంలో దీనికి సంబంధించి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడిన వీడియోలు కూడా బహిర్గతం అయ్యాయి. కాగా.. తెల్లారే సరికే శ్రీనివాస్‌రెడ్డి మాట మార్చారు. కంచె రాములు హత్యకు తనకు సుపారీ ఇచ్చినట్లుగా వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ప్రకటించారు. డీసీపీకి ఇచ్చిన ఫిర్యాదుకు, తనకూ ఎలాంటి సంబంధం లేదని అన్నారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గెలుపు కోసం పనిచేశానని, ఆయనతో తనకు ఎలాంటి విబేధాలు లేవని తేల్చి చెప్పారు. కావాలనే కొందరు తనపై బురద జల్లాలను చూస్తున్నారన్నారు. కాగా.. డీసీపీకి ఫిర్యాదులో చేసిన బృందంలో ఉన్న శ్రీనివాస్‌రెడ్డి అనూహ్యంగా మాట మార్చడంతో జనగామ కాంగ్రెస్‌లో విస్తృత చర్చకు దారి తీసింది. మొదటగా ఆరోపించి తెల్లారే సరికి మాట మార్చడంపై పార్టీ శ్రేణులు ఎవరికి వారుగా చర్చలకు తెర లేపారు.

ఇదిలా ఉండగా కాంగ్రెస్ నేత కంచె రాములును కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హత్య చేయించడానికి ప్రయత్నించారన్న వార్తల్లో వాస్తవం లేదని కాంగ్రెస్ నేత రావుల శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. తనను హత్య చేయించడానికి కొమ్మూరి ప్లాన్ చేశారంటూ అబద్ధం చెప్పాలంటూ తనపై కంచె రాములు బలవంతంగా అబద్ధం చెప్పించారని అన్నారు. ఈ మేరకు జనగామ సీఐ దామోదర్‌రెడ్డి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తనను టీ తాగుదామని కంచె రాములు, ఎర్రమల్ల సుధాకర్, వేముళ్ల సత్యనారాయణరెడ్డి 10 రోజుల క్రితం జనగామ ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌కు పిలిపించారని అన్నారు. గెస్ట్‌హౌజ్‌లోకి వెళ్లగానే డోర్‌పెట్టి తన హత్యకు రూ. 25 లక్షల సుపారీ ఇచ్చి చంపమన్నాడంటూ అబద్ధం చెప్పాలని, లేకపోతే ఇక్కడి నుంచి బయటకు పోలేవు అంటూ కంచె రాములు తనపై ఒత్తిడి తెచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో తానే భయపడి మాట్లాడిన మాటలని దొంగచాటుగా రికార్డ్ చేశారని తెలిపారు. ఆ తర్వాత ఈనెల 23న జనగామ రమ్మని కాల్ చేసి డీసీపీ ఆఫీస్‌కు తీసుకెళ్లి కొమ్మూరిపై ఫిర్యాదు చేశారన్నారు. ఈ విషయంలో తనకు కంచె రాములు, ఎర్రమల్ల సుధాకర్, వేముళ్ల సత్యనారాయణరెడ్డితో ప్రాణహాని ఉందని ఫిర్యాదు పేర్కొన్నారు.

డిగ్రీ పరీక్షలో ఫెయిల్ కావడంతో యువకుడి ఆత్మహత్య

రఘునాథపల్లి, సెప్టెంబరు 24: డిగ్రీ పరీక్షలో ఫెయిల్ కావడంతో మనస్తాపానికి గురై యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని వెల్దిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. వెల్ది గ్రామానికి చెందిన రాపాక దిలీప్(22) హనుమకొండలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్నాడు. ఇటీవల కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ ఫలితాలు వెల్లడి కాగా ఫెయిల్ అయ్యాడు. దీంతో ఆవేదనకు గురైన దిలీప్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఈ నెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడికి తల్లి విజయ, అక్క దివ్య ఉన్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర కీలకం

మెరుగైన రవాణా వ్యవస్థతోనే అభివృద్ధి

వరంగల్ ఎంపీ కడియం కావ్య



నేషనల్ హైవేస్ అధికారి శివశంకర్‌తో మాట్లాడుతున్న ఎంపీ కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

బాలసముద్రం, సెప్టెంబరు 24: అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర కీలకమని, మెరుగైన రవాణా వ్యవస్థ కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని నేషనల్ హైవేస్ రీజనల్ కార్యాలయంలో అధికారి శివశంకర్‌ను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి రహదారుల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ.. నేషనల్ హైవే 163 హైదరాబాద్ నుంచి భూపాలపట్నం జాతీయ రహదారి కాగా, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని నిడిగొండ, ఛాగల్, స్టేషన్ ఘన్‌పూర్, చిన్న పెండ్యాల, కరుణాపురం వరకు సర్వీస్ రోడ్డును పొడిగించాలన్నారు. ఆయా గ్రామాలకు అనుసంధానంగా సర్వీస్ రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. చిన్న పెండ్యాల గ్రామ పరిధిలో సెంట్రల్ లైటింగ్ లేక ట్రాఫిక్ సమస్యలతో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతున్నాయన్నారు. సర్వీస్ రోడ్డు పొడిగింపుతో ఆయా గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎన్‌హెచ్ 563లో భాగంగా వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా

మిగతా 8వ పేజీలో...

పాడి రైతుకు తీపికబురు



జనగామ పాలశీతలీకరణ కేంద్రం

పెండింగ్‌లో ఉన్న పాల బిల్లులు విడుదల

50 శాతం విడుదల చేసిన విజయ డెయిరీ

జిల్లాకు రూ. 5.29 కోట్లు రిలీజ్

నేడు రైతుల ఖాతాల్లో జమ

జనగామ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పాడిరైతుకు విజయ డెయిరీ తీపి కబురు అందించింది. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న పాలబిల్లులను విడుదల చేస్తూ నిర్ణయం తీసుకుంది. రెండు నెలలుగా నాలుగు బిల్లులు పెండింగ్‌లో ఉండగా మొదటి దఫా కింద రెండు బిల్లులను విడుదల చేసింది. ఈ మేరకు తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ప్రకటన విడుదల చేసింది. కొంతకాలంగా విజయ డెయిరీకి పాలు పోసే రైతులకు సకాలంలో బిల్లులు అందడం లేదు. అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు నుంచీ ఈ సమస్య ఏర్పడింది. ఏడాదికాలంగా మూడు, నాలుగు బిల్లులు పెండింగ్‌లో ఉంటూ వస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా పాడి రైతుల నుంచి నిరసన వ్యక్తమవుతూ వస్తోంది. పాడి రైతుల నిరసనలు ఇటీవల తీవ్రతరం అవుతుండడంతో విజయ డెయిరీ స్పందించింది. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న బిల్లుల్లో మొదటి దఫా కింద 50 శాతం విడుదల చేసేందుకు నిర్ణయించింది. ఇందులో భాగంగా విజయ డెయిరీ నుంచి బ్యాంకులకు పాలబిల్లులుమంగళవారం వెళ్లాయి. బుధవారం (నేడు) పాడి రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. ఖాతాలు లేని రైతులకు పాల కేంద్రాల ద్వారా నేరుగా నగదు అందనుంది. త్వరలో మరో రెండు బిల్లులు సైతం విడుదల చేసే అవకాశం ఉంది.

జిల్లాకు రూ. 5.29 కోట్లు

జిల్లావ్యాప్తంగా పాడి రైతులకు రూ.5.29 కోట్లు విడుదల అయ్యాయి. జిల్లాలో జూలై 16 నుంచి సెప్టెంబరు 15 వరకు నాలుగు పాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇందులో ప్రభుత్వం ప్రస్తుతం జూలై 16- జూలై 31 వరకు, ఆగస్టు 1 నుంచి ఆగస్టు 15 వరకు రావాల్సిన రెండు బిల్లులను విజయ డెయిరీ విడుదల చేసింది. జిల్లావ్యాప్తంగా విజయ డెయిరీ పరిధిలో పాల శీతలీకరణ యూనిట్లు ఉన్నాయి. వీటి పరిధిలో 5 వేల మంది పాడి రైతులున్నారు. వీరికి గానూ రెండు పాల బిల్లులలు రూ. 5.29 కోట్లు నేడు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి.

శీతలీకరణ కేంద్రాల వారీగా విడుదలైన పాలబిల్లులు

శీతలీకరణ కేంద్రం	విడుదలైన పాల బిల్లులు
బచ్చన్నపేట	1.74 కోట్లు
చీటూరు	8.93 లక్షలు
స్టేషన్‌ఘన్‌పూర్	52.93 లక్షలు
లింగాలఘనపురం	18.86 లక్షలు
నర్మెట్ట	63.29 లక్షలు
పాలకుర్తి	18.99 లక్షలు
సింగరాజుపల్లి	24.99 లక్షలు
జనగామ	1.66 కోట్లు
మొత్తం	**5.29 కోట్లు**

బ్యాంక్ ఆఫ్ ఇండియా
BOI
తెలంగాణ జోన్, కార్పొరేట్ సేవల శాఖ, # 10-1-1199/2, పీటీఐ బిల్డింగ్, 2 వ అంతస్తు, ఏసీ గార్డ్స్, హైదరాబాద్. ఫోన్: 8978247617 ఇ-మెయిల్: telangana.god@bankofindia.co.in

బ్యాంక్ ఆఫ్ ఇండియా SMEUC వరంగల్, SKVK వరంగల్ కార్యాలయం తెరచుటకు మరియు వరంగల్ సెంటర్ వద్ద మినీ RBC వరంగల్ మార్చుటకు దీర్ఘకాలిక లీజు/అద్దెకు ఆవరణలు కావలెను.

దీర్ఘకాలిక అద్దె ప్రాతిపదికన, ప్రాధాన్యంగా 20 సంవత్సరాలకు వరంగల్ వద్ద ఆవరణలో, తరలింపునకు సిద్ధంగా ఉన్న, లీజుకు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్న ఆసక్తిగల పార్టీల నుండి టెక్నికల్ మరియు ఫైనాన్షియల్ బిడ్లు కలిగిన సీల్డ్ కవర్‌లో ఆఫర్లను కోరడమైనది. ఆవరణ యొక్క తగిన కార్పెట్ విస్తీర్ణం గ్రౌండ్ ఫ్లోర్‌లో 1500 చ.అ.లు ఉండవలెను, ఒకవేళ గ్రౌండ్‌ఫ్లోర్ కాని పక్షంలో ఆవరణలో లిఫ్ట్ సదుపాయం ఉండవలెను. ఆఫర్ కలిగియున్న కవర్‌పై "Offer of Premises for Bank of India at Warangal" అని వ్రాసి ఆఫర్ చేయు వ్యక్తి పేరు మరియు చిరునామా/ఫోన్ నం. / మొబైల్ నం. కూడా ఉండవలెను. సరిగ్గా సీల్ వేసిన కవర్‌ను దిగువ చిరునామా: జోనల్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ జోన్ పీటీఐ బిల్డింగ్, 10-1-1199/2, 2వ అంతస్తు, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్ - 500004కు పంపవలెను. ఆసక్తి గల పార్టీలు "బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్" పేరున రూ. 1,000/- (వాపసు రాని) డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు టెక్నికల్ మరియు ఫైనాన్షియల్ బిడ్లను దాఖలు చేయవలసిందిగా ఆసక్తి గల పార్టీలను అభ్యర్థించడమైనది. ఆఫర్ చేయు వ్యక్తి మా బ్యాంక్ ఆఫ్ ఇండియా, జోనల్ కార్యాలయం/ లేదా మా బ్యాంక్ వెబ్‌సైట్ www.bankofindia.co.in నుండి నిర్ణీత నమూనా, వివరాలు పొందగలరు. ఆఫర్లను స్వీకరించుటకు చివరి తేది: 01.10.2024 (మంగళవారం సా. 05.00 గం.ల వరకు). బ్యాంక్‌వారు ఎటువంటి కారణం తెలుపకుండా ఏదైనా/అన్ని ఆఫర్లను అంగీకరించు/తిరస్కరించు హక్కు కలిగి ఉన్నారు. బ్యాంక్ ద్వారా ఎటువంటి బ్రోకేజీ చెల్లించబడదు. ఏదైనా సవరణ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడుతుంది.

తేది: 23.09.2024, ప్రదేశం: హైదరాబాద్ — సం/- జోనల్ మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా

VAAGDEVI COLLEGE OF ENGINEERING
Autonomous I Accredited by NAAC with 'A' Grade I JNTUH Recognised Research Centre
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
CET CODE : VAGE
Khammam Road, Bollikunta, Warangal-506 005, Telangana State

ADMISSION NOTIFICATION - M.TECH & MBA
Category 'B' Seats for the A.Y.2024-25

Applications are called from eligible candidates for "B" Category seats for the Academic Year 2024-25 for Admission into the MBA and following M.Tech specilizations.

- Structural Enginering
- Power Electronics
- Power System Control & Automation
- Thermal Engineering
- VLSI System Design
- Computer Science and Engineering

The candidates may obtain application forms from the college office on all working days from 9:30 a.m. to 04:30 p.m. or download from the college website. Last date for submission of filled-in application along with necessary documents is 01-10-2024 by 05:00 p.m.

Note : Admissions will be made as per the TGCHE guidelines.

Date : 24.09.2024 — Sd/- Principal

Contact : 8886536969, www.vaagdevi.edu.in

ఆంధ్రజ్యోతి లో మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...



పదవీ విరమణ శుభాకాంక్షలు

మీ ఆత్మీయులలో..
మీ సహోద్యోగులలో...
మీ కుటుంబ సభ్యులలో...
ఎవరైనా రిటైర్డ్ అవుతున్నారా ?


అందిస్తుంది సులువైన మార్గం పదవీ విరమణ ప్రకటనలకు 25% EP లకు 15% రాయితీ కల్పిస్తుంది

అలాంటి వారు తమ విధి నిర్వాహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి... పదవీ విరమణ శుభాకాంక్షల అక్షర సుమాంజలులు...

ఆంధ్రజ్యోతి ప్రకటనల విభాగము

సంప్రదించండి : 9985411172
హన్మకొండ : 9985411677, 9985411676
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354,
మహబూబాబాద్, తొర్రూరు, నర్సంపేట : 9985418040
జయశంకర్ : 9985401232

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
దేవి 70 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ (ఒక రోజు మాత్రమే)

SVC సంగీత 70 - ఆర్.సి.పురం | SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ | SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | ఏషియన్ రాధిక - కాప్రా
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
PVR గలేరియా - పంజాగుట్ట | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీటౌన్ - మియాపూర్
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR అట్రియమ్ - గచ్చిబౌలి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | మూవీటైమ్ - అమీర్‌పేట
NOX ఎం.పి మాల్ - కాచిగూడ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ | స్కైమాల్ - సనత్‌నగర్
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ | టివోలి - సికింద్రాబాద్
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
NOX ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి | షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ | జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

శాంతి 70ఎంఎం - నారాయణగూడ | రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్
తారకరామ 70 ఎ/సి - కాచిగూడ | ఆరాధన 70 ఎ/సి - తార్నాక
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ | నర్తకి 70 ఎ/సి - అల్వాల్
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ | వైజయంతి 70 ఎ/సి - నాచారం
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ | సాయిరంగ 70 - మియాపూర్
మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ | అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్
శ్రీసాయిరాజ 70 - ముషీరాబాద్ | BR హైటెక్ - మాదాపూర్
రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ | విజేత 70 ఎ/సి - బోరబండ
రామకృష్ణ 35ఎంఎం - అబిడ్స్ | సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి | విమల్ 70 ఎ/సి - బాలానగర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి | జగదాంబ 70ఎంఎం - ఘట్‌కేసర్
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి | శ్రీసాయిపూజా 70 ఎ/సి - సూరారం
అర్జున్ 70 ఎంఎం - కూకట్‌పల్లి | శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్ | స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | శ్రీరమణ 70ఎంఎం - అంబర్‌పేట
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీరమణ 35ఎంఎం - అంబర్‌పేట
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ | సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
తాక్యూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం | లక్ష్మి 70 ఎ/సి - శంషాబాద్
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం | రాఘవేంద్ర 70 - బీబీనగర్
రంగ 70ఎంఎం - జీడిమెట్ల | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల | ముకుంద్ 70 - మేడ్చల్
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ | శెట్టి సినిమాస్ ఎ/సి - చౌదరిగూడ
గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ | మెట్రో 70 ఎంఎం - బహదూర్‌పుర
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ | శ్రీ కృష్ణ 70 ఎంఎం - అలియాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం | మరియు మీ అభిమాన థియేటర్లలో
శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్

ఈనెల 27న బ్రహ్మాండమైన విడుదల



వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
వెంకటరామ - వరంగల్
జెమిని కాంప్లెక్స్ - వరంగల్
ఎస్2 ఎ/సి - వరంగల్
అమృత 70 - హన్మకొండ
అశోక 70 - హన్మకొండ
శ్రీదేవి - హన్మకొండ
SVC సూర్య క.మం. - మహబూబాబాద్
ముకుంద్ - మహబూబాబాద్
లక్ష్మి 70 - మహబూబాబాద్
SVC దేవి 70 - జనగాం
భవాని 70 - కాజీపేట్
శాంభవి - కాజీపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
తిరుమల ఎ/సి - ములుగు
విబికె మూవీమ్యాక్స్ - చేర్యాల
సూర్య క.మం. - నెక్కొండ
తిరుమల 70 - పాలకుర్తి
నారాయణ 70 - హుసన్‌పర్తి
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
మోహన్ ఎ/సి - కె.సముద్రం
జయ డీలక్స్ - పరకాల
వెంకటేశ్వర - ఏటూరినగరం

ఖమ్మం
SVC శ్రీతిరుమల - ఖమ్మం
వినోదా ఎ/సి - ఖమ్మం
శ్రీనివాస ఎ/సి - ఖమ్మం
సాయిరాం ఎ/సి - ఖమ్మం
కెపియస్ (ఆదిత్య) - ఖమ్మం
మహేశ్వరి - కొత్తగూడెం
SVC పూర్ణ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
విజయభాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సత్యభాస్కర్ - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
లక్ష్మీశ్రీనివాస 70 - మధిర
లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట
రఘు పి.పా - చెర్ల
వాసవి 70 - వైరా
బాలాజీ - దమ్మపేట్
శ్రీదుర్గ 70 - బోనకల్
వెంకటరమణ - తల్లాడ
లక్ష్మీనరసింహ - ఎన్కూర్
లక్ష్మి సినీప్లెక్స్ - కల్లూరు
సాయిబాలాజీ - నేలకొండపల్లి

కరీంనగర్
మమత - కరీంనగర్
వెంకటేశ్వర - కరీంనగర్
సాయికృష్ణ - కరీంనగర్
SVC ప్రతిమ - కరీంనగర్
శ్రీనివాస - కరీంనగర్
ఊర్వశి - గోదావరిఖని
శ్రీనివాస - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
దుర్గ 70 - జగిత్యాల
శ్రీనివాస - జగిత్యాల
VLS శ్రీరామ - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్ల
నటరాజ్ - సిరిసిల్ల
సంగీత ఎ/సి - పెద్దపల్లి

లక్ష్మి ఎ/సి - కోరుట్ల
శ్రీరామ సినిమాస్ - సుల్తానాబాద్
SR శ్రీనివాస - మంథని
లక్ష్మి 70ఎంఎం - మెట్‌పల్లి
సాయికృష్ణ - మెట్‌పల్లి
అన్నపూర్ణ - హుజూరాబాద్
అన్నపూర్ణ 70 - జమ్మికుంట
శివరామకృష్ణ - వేములవాడ
VKM మూవీమ్యాక్స్ - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
రాజశ్రీ సినిమా - రాయికల్

నిజామాబాద్
SVC విజయ - నిజామాబాద్
SVC దేవి - నిజామాబాద్
నటరాజ్ - నిజామాబాద్
లలిత మహల్ - నిజామాబాద్
గీత - నిజామాబాద్
PVR వేణు - నిజామాబాద్
PVR సినిమాస్ - ఆర్మూర్
వి.శాంతి - కామారెడ్డి
ప్రియ 70 - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
బృందావన్ - ఆర్మూర్
పరమేశ్వర - బిచుకుంద
సుదర్శన్ - భీంగల్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి 70 - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
రాంప్రతాప్ - నాగిరెడ్డిపేట్

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
వెంకటేశ్వర - మహబూబ్‌నగర్
శ్రీనివాస - మహబూబ్‌నగర్
సాయిబాబా - షాద్‌నగర్
SVC రామకృష్ణ - షాద్‌నగర్
శ్రీనివాస 70 - వనపర్తి
SVC మల్టీప్లెక్స్ - గద్వాల్
మనోహర్ - నారాయణపేట్
శ్రీనివాస 70 - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి 70 - నాగర్‌కర్నూలు
పరమేశ్వరి - కొత్తకోట
పార్థసారథి - కల్వకుర్తి
అశోక 70 - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరామ - మక్తల్
వెంకటేశ్వర - పెబ్బేరు
వెంకటేశ్వర - కొల్లాపూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
SVC వెంకటేశ్వర - ఆమనగల్
శ్రీనివాస - కడ్తాల్
వసయాంబ - ముక్తిపాడ్

నల్గొండ
తిరుమల - నల్గొండ
SVC నటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - నల్గొండ
రాఘవ - మిర్యాలగూడ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
విట్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ
శ్రీనివాస - కోదాడ
GHR కాంప్లెక్స్ - కోదాడ
విష్ణురాం సినిమాస్ - కోదాడ
సత్య ఎ/సి - సూర్యపేట
తిరుమల - సూర్యపేట
వసుంధర - భువనగిరి

వెంకటేశ్వర - నకిరేకల్
సాయిబాబా - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
అచ్చిరెడ్డి 70 - హాలియా
వెంకటేశ్వర - తిరుమలగిరి
సుజన 70 - చిట్యాల
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
లక్ష్మి 70ఎంఎం - మాల్
వెంకటరమణ - నేరేడుచర్ల
MRR సాయిరాం - పోచంపల్లి
సత్యనారాయణ - చండూర్
పద్మావతి పి.పా - దామరచర్ల
తారా సినిమా - మోత్కూర్

ఆదిలాబాద్
నటరాజ్ - ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
SVC జెమిని - మంచిర్యాల
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
తిరుమల - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
మహానంది - లక్సెట్టిపేట
రాఘవేంద్ర - జన్నారం
పిక్చర్‌హౌస్ - అసిఫాబాద్

మెదక్
సినీమ్యాక్స్ 70 - మెదక్
సాయిదత్ - మెదక్
బాలాజీ - సిద్దిపేట
శ్రీనివాస ఎ/సి - సిద్దిపేట
సితార 70 - సంగారెడ్డి
రుక్మిణి - సంగారెడ్డి
మహేశ్వరి - సదాశివపేట్
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ ఎ/సి - గజ్వేల్
సాయి డీలక్స్ - నర్సాపూర్
వెంకటేశ్వర - నారాయణఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి
SVC తిరుమల - తాండూరు
శాంతమహల్ - తాండూరు
శైలజ ఎ/సి - వికారాబాద్
సినీమ్యాక్స్ - వికారాబాద్
శ్రీ భవాని - పరిగి
వెంకటేశ్వర - చేవెళ్ళ
సాయిబాబా 70 - శంకర్‌పల్లి

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
పూర్ణిమ - రాయచూర్
మిరాజ్ సినిమాస్ - రాయచూర్
చంద్రహాస్ - గంగావతి
కూడలి సంగమేశ్వర - సింధనూర్
శరణబసవేశ్వర - సింధనూర్
శివే 70 ఎ/సి - కొప్పల్
లక్ష్మి 70ఎంఎం - కర్టగి
లక్ష్మి పి.పా - దేశాయిక్యాంప్
భరత్ ఎ/సి - దేవదుర్గ్
విజయ్ ఎ/సి - మస్కి
S.A టాకీస్ - పాట్నల్
మారుతి ఎ/సి - కుస్టగి
అపర్ణ 70 - మాన్వి
వంది 70 - కనకగిరి
మరియు మీ అభిమాన థియేటర్లలో

ఏచూరి మరణం అన్ని వర్గాలకు తీరనిలోటు

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ● కేయూలో సీతారాం సంస్మరణ సభ ● హాజరైన ప్రజాసంఘాల నేతలు, విద్యార్థులు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 24: సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సీతారాం ఏచూరి మరణం ప్రజాస్వామ్య వాదులకు, అన్ని వర్గాల ప్రజలందరికీ తీరనిలోటని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కేయూక్యాంపస్‌లోని కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సెమినార్‌హాల్‌లో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ నేతృత్వంలో సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది. ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్షకార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.


సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నర్సిరెడ్డి, పుల్లా శ్రీనివాస్ తదితరులు

సీతారాం ఏచూరి గొప్ప ప్రజాస్వామ్యవాదని అని, ఆయన ఆశయాల సాధనకు ముందుకురావాలని పిలుపునిచ్చారు. దేశంలో ఆర్థిక, రాజకీయ సంక్షోభాలకు సోషలిజమే శాస్త్రీయ పరిష్కారం చూపుతుందని చెప్పారు. కమ్యూనిస్టులు కార్మిక, కర్షక వర్గాలకు ప్రాతినిథ్యం వహిస్తున్నారని పేర్కొన్నారు. ఏచూరి మరణం దేశ ప్రజానీకానికి, కార్మిక, కర్షక వర్గాలకు తీరనిలోటని చెప్పారు. 2020 జాతీయ నూతన విద్యావిధానాన్ని రద్దు చేయాలని అన్నారు. దేశంలో విద్యతోనే అందరికీ ప్రజాస్వామ్య ఫలితాలను అందుతాయని చెప్పారు. ఆల్ ఇండియా వర్సిటీల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ.. అపర మేధావిగా, కమ్యూనిస్టు ఉద్యమ సారథిగా నిలిచిన సీతారాం ఏచూరి మరణం బాధాకరమన్నారు. సీపీఐ(ఎం) హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ.. భవిష్యత్ అంతా కమ్యూనిస్టులదేనని చెప్పారు. వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ అంజన్‌రావు మాట్లాడుతూ.. యువతకు, కమ్యూనిస్టులకు సీతారాం ఏచూరి ఐకాన్‌గా నిలిచారని అన్నారు. సీఐటీయూ తెలంగాణ వర్సిటీల అధ్యక్షుడు మెట్టు రవి మాట్లాడుతూ.. కార్మిక వర్గాల స్ఫూర్తి ప్రదాత ఏచూరి అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు స్టాలిన్, మంద శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఏచూరి ఆశయాల సాధనకు ఎస్ఎఫ్ఐ ముందుండి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థి ఉద్యమాలకు ఏచూరి అద్యుడని చెప్పారు. జేఎన్‌యూ కేంద్రంగా ఆయన చేసిన పోరాటం, అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని ఎదురించిన ధీరత్వాన్ని కొనియాడారు. సభా ప్రారంభంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి అతిథులు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ వర్సిటీ నేత కచ్చకాయల చిరంజీవి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కల్యాణ్, అనూష, సహాయ కార్యదర్శులు జస్వంత్, పరిమళ, కేయూ అధ్యక్షుడు సాయి కిరణ్, నాయకులు కుమార్, సాయి, రాహుల్, కావ్య, ప్రవళిక, అనూష, ప్రదీప్, శిరీష, సందీప్, రాజ్‌కుమార్, వివిధ విద్యార్థి, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఇంతకీ ఆయనెవరు?

సాధారణ వ్యక్తికి బల్దియా సమావేశం వద్ద గౌరవమర్యాదలు

చర్చనీయాంశమైన పోలీసు అధికారి తీరు..
సోషల్ మీడియాలో వైరల్

వరంగల్ కార్పొరేషన్, సెప్టెంబరు 24: నగరంలో వివాదాస్పదుడిగా ముద్రపడిన ఓ సాధారణ వ్యక్తికి బల్దియా సమావేశం సందర్భంగా ఇచ్చిన గౌరవ మర్యాదలు చూసి ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. అసలు ఆయన ప్రజాప్రతినిధి కానేకాదు. ఆయనకూ మంగళవారం జరిగిన బల్దియా కౌన్సిల్ సమావేశానికి ఎలాంటి సంబంధం లేదు. ఆహ్వానం లేకపోయినా తన ఇద్దరు గన్‌మెన్‌లతో బల్దియా కార్యాలయానికి వచ్చాడు. ఇంకేముంది.. అక్కడి మెయిన్ గేట్ నుంచి సమావేశ మందిరం వరకు పోలీసులు కూడా గౌరవ మర్యాదలిస్తూ తీసుకెళ్లారు. ఓ పోలీసు అధికారి అయితే.. సదరు వ్యక్తి వస్తున్నాడన్న విషయం తెలుసుకుని సిబ్బందితో కలిసి ప్రధాన ద్వారం వద్దకు ఎదురేగి మరీ స్వాగతం పలికారు. తానే ముందుండి మరీ ఆయన్ను సమావేశ మందిరంలోకి తీసుకెళ్లారు. అంతేకాదు.. ఆయనే దగ్గరుండి సదరు వ్యక్తికి కమిషనర్ కార్యాలయం పక్కనే ఉన్న గదిలో విశ్రాంతి కల్పించారు. కౌన్సిల్ కార్యాలయానికి వంద మీటర్ల దూరంలోనే సాధారణ ప్రజలు, మహిళా కార్పొరేటర్ల భర్తలు, వారి సహచరులను కూడా అనుమతించని పోలీసులు ఆ వ్యక్తికి రాచమర్యాదలు చేసి మరీ అనుమతించడం, ఆయనతో పాటు 20మంది అపరిచితులను కూడా రానివ్వడం చర్చనీయాంశమైంది. ఓ సాధారణ వ్యక్తికి ఇలా ప్రాధాన్యం ఇవ్వడం, ఓ పోలీసుఅధికారి ఆయనకు ఇచ్చిన గౌరవమర్యాదల గురించి సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. కొంత కాలంగా సదరు పోలీసు అధికారి ఆ సాధారణ వ్యక్తి గురించి మీడియా, ప్రజల సమక్షంలోనే పొగడ్తలతో ముంచెత్తడం వివాదాస్పదంగా మారింది. రాజకీయ నాయకులకు కొమ్ముకాస్తుండడం తెలిసి పోలీసు ఉన్నతాధికారులు సైతం ఆయనపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్న చర్చ జరుగుతోంది. దీనిపై సీపీ ఏ నిర్ణయం తీసుకుంటారో చూడాల్సిందే మరీ.

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | శ్రీరమణ 35ఎంఎం ఎ/సి - అంబర్‌పేట్
సంపూర్ణ 70 - వనస్థలిపురం | భుజంగ 70 - జీడిమెట్ల | లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్
లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | నెక్లెస్ సత్య - కవాడిగూడ | మిరాజ్ సినిమాస్ - చందానగర్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | లక్ష్మీనరసింహ - మియాపూర్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | మంజీరామాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంత్రామాల్ - అత్తాపూర్ | మూవీటైమ్ - అమీర్‌పేట
PVR గలేరియా - పంజాగుట్ట | సుధా - శాలిబండ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | స్కైమాల్ - సనత్‌నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | టివోలి - సికింద్రాబాద్
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | సినీ ప్లానెట్ - కొంపల్లి | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR అట్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్
PVR ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి
NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | జె.పి.సినిమాస్ - చందానగర్
NOX ఎం.పి మాల్ - కాచిగూడ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | మరియు మీ అభిమాన థియేటర్లలో
GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 3వ వారం



సెన్సేషన్ సన్‌షైన్ 70ఎంఎం - ఖైరతాబాద్ 6.30pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 3.45,8.35 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.25
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 4.45pm | సినీ ప్లానెట్ - కొంపల్లి 4.20,7.10
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 7.55pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30,10.20
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.30pm | ఏషియన్ రాధిక - కాప్రా 1.35pm
PVR గలేరియా - పంజాగుట్ట 4.20pm | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.30,7.15
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 1.15pm | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30,7.30
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50pm | జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.30,7.15
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 5.15pm | మూవీటైమ్ - అమీర్‌పేట్ 2.00,10.15
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 5.05pm | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 2.00,8.00
NOX జిఎస్ఎమ్ - మదీనగూడ 10.30pm | స్కైమాల్ - సనత్‌నగర్ 1.30pm
NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ 7.20pm | లక్ష్మీకళ - మూసాపేట్ 2.45pm
NOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.30,6.40,9.50 | మూవీమ్యాక్స్ - మౌలాలి 2.15pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 7.30pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.20
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 12.00,5.25,11.15 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.55,7.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30pm
GLOBAL CINEMAS RELEASE

ఈనెల 28న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ | PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ప్రిస్టేన్‌మాల్ - గచ్చిబౌలి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | PVR అట్రియమ్ - గచ్చిబౌలి
సినీ ప్లానెట్ - కొంపల్లి | PVR గలేరియా - పంజాగుట్ట | NOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
జె.పి.సినిమాస్ - చందానగర్ | PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | NOX జిఎస్ఎమ్ - మదీనగూడ
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ | NOX నెక్లెస్ సత్య - కవాడిగూడ
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ | NOX ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
ఎస్2 70ఎంఎం - వరంగల్ | శ్రీదేవి 70ఎంఎం - కొత్తకోట | శ్రీనివాస 70ఎంఎం - నర్సాపూర్ | రుచిత 70ఎంఎం - కారెపల్లి
శ్రీనివాస 70ఎంఎం - కరీంనగర్ | భువనేశ్వర 70ఎంఎం - విజా | తిరుమల 70ఎంఎం - గజ్వేల్ | లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్‌పూర్
రామకృష్ణ 70 - నగర్‌కర్నూల్ | శ్రీనివాస 70ఎంఎం - ఆమనగల్ | రామకృష్ణ టాకీస్ - ఎల్లారెడ్డిపేట | శివం 70ఎంఎం - సోరపాక
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00 | శ్రీ కృష్ణ 70ఎంఎం - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.00pm | రంగ 70ఎంఎం - జీడిమెట్ల 2.30pm
సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 2.30pm | గోకుల్ 70ఎంఎం - ఎర్రగడ్డ 11.15,2.30
జెమిని 70 - వరంగల్ | దుర్గ 70 - జగిత్యాల | తిరుమల - మహబూబ్‌నగర్
మమత 70 - కరీంనగర్ | SVC విజయ్ - నిజామాబాద్ | SVC నటరాజ్ - నల్గొండ



సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.15,2.30,6.15,9.30
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీలక్ష్మి /ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ | వెంకటరమణపద్మావతి 70 - కాచిగూడ | అంజలి 70ఎంఎం ఎ/సి - సికింద్రాబాద్



ఎమ్మెల్సీ కోదండరామ్‌ను పూలమాలలతో సన్మానిస్తున్న టీజీవోలు

ఎమ్మెల్సీ కోదండరామ్‌కు టీజీవోల సన్మానం

హనుమకొండ కలెక్టరేట్, సెప్టెంబర్ 24: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానభవన్‌లో మంగళవారం తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్ పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కోదండరామ్‌ను సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ (టీజీవో) అసోసియేషన్ నాయకులు పూలమాలలతో సన్మానించారు. ఎమ్మెల్సీని సన్మానించిన వారిలో టీజీవోస్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్నమనేని జగన్‌మోహన్‌రావు, జనగామ జిల్లా అధ్యక్షుడు అమ్జద్ అలీ, హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, నాయకులు రాజేష్ కుమార్, ఆస్నాల శ్రీనివాస్, నాగ నారాయణ, కృష్ణార్జునరావు ఉన్నారు.

నేడు వర్సిటీ మహిళ ఇంజనీరింగ్ కళాశాల అవిర్భావ వేడుకలు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 24: కాకతీయ యూనివర్సిటీ మహిళ ఇంజనీరింగ్ కళాశాల 11వ అవిర్భావ దినోత్సవ వేడుకలను వర్సిటీ సెనెట్ హాల్‌లో నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భిక్షాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 25న బుధవారం 9.30 గంటలకు ప్రారంభమయ్యే వేడుకలకు కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ, సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ డాక్టర్ ఎస్.నాగవాణి, గౌరవ అతిథులుగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి, క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈసీ మెంబర్ బి.సురేశ్‌లాల్, వర్సిటీ న్యాయ కళాశాల ప్రిన్సిపాల్, ఈసీ మెంబర్ డాక్టర్ నిమ్మ. సుదర్శన్, ఈసీ మెంబర్ డాక్టర్ బి.రమారెడ్డి, ఈసీ మెంబర్ డాక్టర్ చిర్ర రాజు హాజరుకానున్నట్లు తెలిపారు. సభలో కన్వీనర్‌గా ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్‌గా బి.కిరణ్‌కుమార్ వ్యవహరిస్తారు.

హెడ్‌కానిస్టేబుల్ జయరాజ్‌కు స్ఫూర్తి సేవా రత్న జాతీయ అవార్డు



మడికొండ, సెప్టెంబరు 24: మడికొండ పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ గుండబత్తిన జయరాజ్‌ను భారతీయ స్ఫూర్తి సేవారత్న జాతీయ అవార్డు వరించింది. బాలల రక్షణ, ప్రజారోగ్యం, మానవహక్కుల వంటి అనేక సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా జయరాజ్ సేవలను గుర్తించిన స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్‌జీవో వారు అవార్డును ప్రకటించారు. ఈ సందర్భంగా జయరాజ్‌ను పలువురు అభినందించారు. ఈనెల 29న హైదరాబాద్ కింగ్ కోఠిలోని సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో ప్రముఖుల చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నట్లు స్పష్టం చేశారు.

పిడుగుపడి వృదుడి మృతి

కొత్తగూడ, సెప్టెంబర్ 24 : కొత్తగూడ మండలం బత్తులపల్లి శివారు మంగళవారం పిడుగుపడి దుర్గం లక్ష్మయ్య (65) మృతి చెందాడు. కార్లాయి, బత్తులపల్లి గ్రామాల మధ్య మధ్యాహ్నం అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పొలం వద్దకు కాపలాకు వెళ్లిన లక్ష్మయ్యపై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. మృతుడికి భార్య ఎల్లమ్మ, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.



దుర్గం లక్ష్మయ్య(ఫైల్)

జనం నాడి.. డాక్టర్ ఆమెడ..

● ప్రజావైద్యుడిగా చిరస్మరణీయుడు ● మానవతకు నిలువెత్తు నిదర్శనం ● నేడు డాక్టర్ ఆమెడ నారాయణ వర్ధంతి

హనుమకొండ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా గీసుగొండ మండలం మొగిలిచెరలో 26 ఏళ్ల కిందట జరిగిన ఓ అమానవీయ సంఘటన తాలూకు గాయం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల గుండెల్లో ఇప్పటికీ పచ్చిగానే ఉంది. సరిగ్గా ఇదే రోజు (1996 సెప్టెంబర్ 25)న ప్రజా వైద్యుడు డాక్టర్ ఆమెడ నారాయణను కొందరు అంగతుకులు నిర్దాక్షిణ్యంగా కాల్చి చంపిన సంఘటన ప్రజల జ్ఞాపకాల్లో సుడులు తిరుగుతూనే ఉంది. మొగిలిచెర్ల పేరు వినగానే నాటి నెత్తుటి దృశ్యం కళ్లకు కట్టినట్టు కనిపిస్తూనే ఉంటుంది. డాక్టర్ నారాయణ మొగిలిచెర్ల ప్రజల మనసుల్లో ఓ మనసున్న డాక్టర్‌గా, ప్రజాసేవకుడుగా ఇప్పటికీ నిలిచే ఉన్నాడనడానికి అక్కడ ఏ ఇంటి తలుపుతట్టినా వినిపిస్తుంది. ఆమెడ 28వ వర్ధంతి సందర్భంగా గత జ్ఞాపకాలు.

పేదరికాన్ని జయించి..

ఆమెడ నారాయణ నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన వారు. 1957లో ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా కురవి గ్రామంలో తల్లిదండ్రులు మహాలక్ష్మి, ముత్తయ్యలకు జన్మించారు. ఆరుగురు సంతానంలో ఆయన రెండోవారు. నారయణ పాఠశాల విద్యాభ్యాసం కురవిలోనే సాగింది. అనంతరం మహబూబాబాద్ జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్య పూర్తి చేశాడు. ఆ తర్వాత హనుమకొండ సుబేదారిలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ చదువుతుండగానే మెడికల్ ఎంట్రెన్స్‌రాసి కాకతీయ వైద్యకళాశాలలో సీటు పొందాడు.

కార్యక్షేత్రం మొగిలిచెర్ల

అన్న నాగయ్య వామపక్ష భావజాలం నారాయణను ప్రభావితం చేసింది. విద్యార్థిగా ఉన్నప్పుడే ఎస్ఎఫ్ఐ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొన్నారు. ఆనాడు వరంగల్ విద్యార్థి యువజన, మేధావి వర్గాల్లో ప్రభావం చూపిన విప్లవోద్యమం ఆయనను కదలించింది. ఇదే అప్పటి సుప్రసిద్ధ ప్రజాహక్కుల నేత, పిల్లల డాక్టర్ రామనాథంకు దగ్గర చేసింది. ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం,



నిబద్ధతను ఆయన నుంచే అందిపుచ్చుకున్నారు. ఎంబీబీఎస్ పూర్తిగానే డాక్టర్ ఆమెడ వైద్యాన్ని ఒక వృత్తిగా కాక సేవగా ఎంచుకున్నారు. అందుకు కార్యక్షేత్రంగా ప్రస్తుతం వరంగల్ జిల్లాలోని గీసుగొండ మండలం మొగిలిచెర్ల గ్రామాన్ని ఎంచుకున్నారు. ప్రజల కోసం పరితపించే పిల్లల వైద్యుడు రామనాథం చేతుల మీదుగా తన ప్రజావైద్యశాలను ప్రారంభించారు.

అప్పుడై..

అనతికాలంలోనే మొగిలిచెర్ల, దాని చుట్టుపక్కల 40 గామాల్లోకు దేవుడుగా మారారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు అవిశ్రాంతంగా వైద్య సేవలను అందించారు. వృత్తిధర్మం పట్ల ఎనలేని నిబద్ధత కలిగిన డాక్టర్ నారాయణ.. ఒక విశిష్టమైన దృక్పథాన్ని కలిగి ఉన్నప్పటికీ తరతమ భేదం లేకుండా అన్నివర్గాల ప్రజలకు సేవలు అందించారు. నక్సల్స్ మొదలు పోలీసుల వరకు అందరూ ఆయన వద్ద వైద్య సేవలు పొందినవారే.

రోగుల సేవలో..

వృత్తిధర్మాన్ని చూడలేని రాజ్యానికి ఆయన శతృవయ్యారు. అనేక సార్లు బెదిరింపులు ఎదుర్కొన్నాడు. అయినా ఏనాడు అదరలేదు. బెదరలేదు. ప్రజలకు అందుబాటులో ఉండాలని మొగిలిచెర్లలోనే భార్యాబిడ్డలతో మకాం పెట్టి, అనివార్య పరిస్థితుల్లో 1995లో తన నివాసాన్ని హనుమకొండలోని తన సొంత ఇంటికి మార్చుకున్నాడు. నివాసమైతే మారింది కానీ, ఆయన మనసెప్పుడు మొగిలిచెర్లలోని తన ప్రజావైద్యశాలకు వచ్చే రోగులమీదు ఉండేది. ప్రతీ రోజు ఉదయం 6 గంటలకే బయలు దేరి రాత్రి 9 గంటల వరకు రోగులకు సేవలు అందించేవారు. ప్రజలకోసం పనిచేసే వాళ్లంటే రాజ్యవ్యవస్థకు కంటగింపు. ప్రయాణంలో కూడా మార్గమధ్యలో రోగులు కనబడితే ఆగి వారికి మందులిచ్చే స్వభావం నారాయణది. ఆయనను చంపాలని పథకం వేసుకున్నవారు దీనిని అవకాశంగా తీసుకున్నారు.

ఆ రోజు..

1996 సెప్టెంబరు 25-సరిగ్గా అదే రోజు డాక్టర్ నారాయణ రోజువారిలాగానే ఉదయం స్కూటర్ పై మొగిలిచెర్లకు వెళుతున్నాడు. మార్గమధ్యలో ఏనుమాముల మార్కెట్ వద్ద రోడ్డు పక్కన కాపు కాసిన అగంతుకుల్లో ఒకరు ఎదురువచ్చాడు. కడుపునొప్పితో విలవిలలాడుతున్నట్టు నటించాడు. నిజమేనని నమ్మిన డాక్టర్ నారాయణ.. ఆగి పరీక్షిస్తుండగా వెనుక నుంచి ఆయనపై తూటాల వర్షం కురిసింది. ఆయన అక్కడికక్కడే కుప్పకూలాడు. నారాయణ హత్యావార్త దావానంలా వ్యాపించింది. చుట్టు పక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చారు. మొగిలిచెర్ల శోకసముద్రమైంది. డాక్టర్ నారాయణ హత్యావార్త విన్న ప్రజలు, ముఖ్యంగా మహిళలు కనబరిచిన నిరసన అపూర్వం. కన్నీరుమున్నీరుగా విలపించిన ఆ జన సమూహమే డాక్టర్ ఆమెడకున్న ఆదరణకు సాక్ష్యం. భౌతికంగా డాక్టర్ నారాయణను లేకుండా చేసినా 30 ఊర్ల ప్రజల హృదయాల్లో ఇప్పటికీ నిలిచే ఉన్నారు. డాక్టర్ నారాయణ ఆదర్శాన్ని బతికించే కృషిలో ఆయనను సజీవంగా నిలుపుకోవడం కంటే మించిన నివాళి మరొకటి ఉండదు. డాక్టర్ నారాయణ అమరుడు. ఆయన ఆశయాలు నిరంతరం స్ఫూర్తిదాయం.

దామగుండం అడవిని కాపాడుకుందాం

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 24: దామగుండం అడవిని కాపాడుకొని ప్రకృతి వైపరిత్యాలు జరుగకుండా రాష్ట్రాన్ని కాపాడుకుందామని డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ శ్రవణ్ పిలుపునిచ్చారు. దేశభద్రత పేరుతో వికారాబాద్ జిల్లాలోని దామగుండం రిజర్వ్ అడవుల్లో ఫ్రీక్వెన్సీ రాడార్ స్టేషన్ ఏర్పాటును నిరసిస్తూ డీఎస్ఏ ఆధ్వర్యంలో హనుమకొండలోని అశోకా జంక్షన్‌లో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా శ్రవణ్ మట్లాడుతూ.. మూడువేల ఎకరాల్లో విస్తరించి దామగూడెం అడవుల్లో వణ్యప్రాణులు, ఔషద మొక్కలతో పాటు లక్షల వృక్షాలు పర్యావరణ హితంగా ఉన్నాయన్నారు. ఇంత పెద్ద రిజర్వ్ ఫారెస్టును తొలగించి రాడార్ స్టేషన్‌ను ఏర్పాటు చేయడం సరికాదన్నారు. రాడార్ స్టేషన్ వల్ల విడుదలయ్యే రేడియేషన్ ద్వారా సమీప గ్రామాల ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదముందన్నారు. ప్రభుత్వం వెంటనే రాడార్ స్టేషన్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోకన్వీనర్ గణేష్ నాయకులు శివ, శరత్, అనిల్, అభినయ్, శిరీష, చందన, కళ్యాణి, జయరాం, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.



అశోకా జంక్షన్‌లో ఆందోళన చేస్తున్న డీఎస్ఏ నాయకులు

ఐటీఐల్లో ఐదో విడత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ ఎడ్యుకేషన్, సెప్టెంబరు 24: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో ఐదోవిడత ప్రవేశాలకోసం దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా వరంగల్, హనుమకొండ ప్రభుత్వ ఐటీఐల ప్రిన్సిపాళ్లు ఎం.చందర్, జి.సక్రు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత వెబ్ పోర్టల్‌లో ఈ నెల 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ప్రభుత్వ ఐటీఐల్లో సంప్రదించాలని వారు కోరారు.

వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలి

సుబేదారి, సెప్టెంబరు 24: అక్టోబరు 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించుకోవాలని మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి బి.రాజమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25 నుంచి అక్టోబరు 1 వరకు వయోవృద్ధుల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 26న వృద్ధాశ్రమాల్లోని వయోవృద్ధులకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు, 27న వాకథాన్ ర్యాలీ, 28న తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం- 2007, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన సదస్సు, 29న పంచాయతీ సెక్రటరీలకు తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం- 2007 అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 14567పై అవగాహన సదస్సు, ఈనెల 30న అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ చేపట్టనున్నట్లు రాజమణి పేర్కొన్నారు. అక్టోబరు 1న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు.

నేటి నుంచి జంతుశాస్త్రంలో జాతీయ సదస్సు

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 24: సెప్టెంబరు 25, 26 తేదీల్లో రెండు రోజుల పాటు 'రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఎనిమల్ బయోటెక్నాలజీ 'అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు విభాగాధిపతి ప్రొఫెసర్ జి.షమిత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా కేయూ ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ, హైదరాబాద్ స్కూల్ ఆఫ్ మెడికల్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కెగీతా వేముగంటిలు హాజరై కీలక ప్రసంగం చేస్తారని పేర్కొన్నారు. గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి పాల్గొంటారని తెలిపారు. అందరూ హాజరై సదస్సును విజయవంతం చేయాలని ఆమె కోరారు.

అజర ఆస్పత్రిలో కార్డియాలజీ దినోత్సవం

వరంగల్ మెడికల్, సెప్టెంబరు 24: హనుమకొండలోని ములుగురోడ్‌లోని అజర ఆస్పత్రిలో ప్రపంచ కార్డియాలజీ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఈ నెల 29 వరకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు ఆస్పత్రివర్గాలు వెల్లడించాయి. హృదయ సంబంధిత ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు అజర హాస్పిటల్స్ ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు పరీక్షలను ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.

సమాజ పురోభివృద్ధిలో ఎన్‌ఎస్ఎస్ వలంటీర్ల కృషి గొప్పది

ఎన్ఎస్ఎస్ అవిర్భావ వేడుకల్లో కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ మల్లారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న రిజిస్ట్రార్ మల్లారెడ్డి

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 24: సమాజ పురోభివృద్ధిలో జాతీయ సేవ పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల కృషి గొప్పదని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి ఉద్బోధించారు. మంగళవారం కేయూ సెనెట్ హాల్‌లో కేయూ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అధ్యక్షత జరిగిన ఎన్ఎస్ఎస్ అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ వల్లారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వలంటీర్ల స్వీయ క్రమశిక్షణ కలిగి ఉండాలని, స్వచ్ఛత రోజువారి దినచర్యలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పనిని దైవంగా భావించాలన్నారు. చిన్న పనలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. వలంటీర్ల కరిక్యులమ్‌లో సేవ ప్రధాన భాగమని చెప్పారు. ఏడాదిలో ఒక్కో వలంటీర్ 120గంటల పాటు సమాజ సేవ కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని గుర్తు చేశారు. సమాజ రుగ్మతలను రూపుమాపాలని చెప్పారు. సేవలో భాగమే స్వచ్ఛత అని చెప్పారు. ఎన్ఎస్ఎస్ వలంటీర్లతోనే సమాజంలో మంచి మార్పులు వస్తాయని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిర్వహణ, బాలికల సంరక్షణ, నిఘా కెమెరాలు, స్వచ్ఛ భారత్‌పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వర్సిటీ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.సురేశ్‌లాల్ మాట్లాడుతూ.. యువత స్వామి వివేకానంద, మదర్ థెరిస్సా లాంటి మహానుభావులను రోల్ మోడల్‌గా తీసుకుని జీవితంలో ఎదగాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులను గౌరవించుకోవాలని కోరారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ.. మంచి సమాజ నిర్మాణంలో వలంటీర్లు నిజమైన సైన్యమని చెప్పారు. కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అమరవేణి, ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏటీబీటీ ప్రసాద్, వివిధ కళాశాల ఎన్ఎస్ఎస్ పీవోలు, వలంటీర్లు పాల్గొన్నారు.

హోరెత్తించిన సాంస్కృతిక ప్రదర్శనలు

ఎన్ఎస్ఎస్ అవిర్భావ వేడుకలను పురస్కరించుకుని ఎన్ఎస్ఎస్ వలంటీర్లు మంగళవారం కేయూ సెనెట్‌హాల్‌లో చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు, నృత్యాలు హోరెత్తించాయి. తెలంగాణ భాష, యాసలతోపాటు గిరిజన, కోయ సంస్కృతిని ప్రతిబింబించే నృత్య ప్రదర్శనలు చేశారు. తెలంగాణ బోనాలు, ఆదివాసీ నృత్యాలు, మిమిక్రీలు అంశాల్లో విద్యార్థులు పోటాపోటీగా ప్రదర్శనలు, నృత్యాలు చేశారు. యూనివర్సిటీ క్యాంపస్, వరంగల్ తూర్పు టీటీడబ్ల్యూఆర్‌డీసీ, ఆర్ట్స్ కళాశాల డిగ్రీ కళాశాల వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాళేశ్వరాలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

● అధికారులు మాస్టర్ ప్లాన్ రూపొందించాలి ● సౌకర్యాలు మెరుగుపర్చాలి ● రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

మహదేవపూర్, సెప్టెంబరు 24: కాళేశ్వరాలయాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించిందని, ఇందులో భాగంగా అధికారులు మాస్టర్ ప్లాన్‌ను రూపొంచాలని రాష్ట్ర దేవాదాలయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వరాలయాన్ని ఆమె మంగళవారం సందర్శించారు. కాళేశ్వర ముక్తీశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన ఆమెకు అర్చకులు ఆలయ సంప్రదాయ స్వాగతం, ఆశీర్వచనం పలికారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహణాధికారి కార్యాలయంలో దేవాదాయ, పర్యాటకశాఖల అధికారులతో సమావేశమమైన శైలజా రామయ్యర్ దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్, సరస్వతీ పుష్కరాల నిర్వహణ, పర్యాటకంగా కాళేశ్వరాన్ని అభివృద్ధి చేయడం తదితర అంశాలపై సమీక్షించారు. తెలంగాణలోని శైవక్షేత్రాల్లో కాళేశ్వరం దేవాలయం ప్రధానమని, రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయనుందని తెలిపారు. ఆలయ ప్రాంగణాన్ని విస్తరించడం, పలు పునర్నిర్మాణాలు, ఆధునికీకరణ, యాత్రికులకు సౌకర్యాల కల్పన, వసతి, భోజన శాల, పార్కింగ్ స్థలాలు, సురక్షిత తాగునీటి సౌకర్యం తదితర అంశాలపై అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు. దేవాలయ ప్రధాన ద్వారాన్ని శిల్పకలతో అలంకరించడం, గోదావరి ఘాట్ అభివృద్ధి, నది తీరాన్ని శుభ్రతతో, అందంగా అభివృద్ధి చేయడం, దేవాలయం చుట్టూ పర్యాటక మార్గాల అభివృద్ధి, స్థానిక సంస్కృతిక ప్రదర్శనలు, మ్యూజియం తదితర పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు బిగించాలని, పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, దేవాదాయ, పర్యాటక శాఖ అధికారులతో టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దేవాలయ అభివృద్ధికి ప్రత్యేకంగా మంజూరైన నిధులతో చేపట్టిన పనులు పూర్తిచేయాలని కలెక్టర్ రాహుల్ శర్మను ఆదేశించారు. కాళేశ్వరం దేవాలయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా భక్తులు పెద్ద ఎత్తున వస్తారని, తద్వారా పుణ్యక్షేత్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. అస్థికలు గోదావరిలో కలిపేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు దేవాలయ ఆధీనంలో ఉన్న రూములను ఎందుకు కేటాయించడం లేదని దేవస్థానం అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



కాళేశ్వరం ఆలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, కలెక్టర్ రాహుల్‌శర్మ

సమాచార పౌర సంబంధాల శాఖ, దేవాదాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ.. భక్తులకు సౌకర్యాల కల్పనలో రాజీ పడొద్దన్నారు. కాళేశ్వరం వచ్చే భక్తులు మహిళలు, పురుషులు బట్టలు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణంలో ఉన్న 100 గదులను వెంటనే పూర్తి చేయాలన్నారు. మోడల్ మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. 2025లో జరిగే సరస్వతి పుష్కరాలనిర్వహణకు ఘాట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ రూ.19.39 కోట్ల ఎస్డీఎఫ్ నిధుల నుంచి రూ. 12.07 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులు భూ సమస్య వల్ల ఆగిపోయాయని తెలిపారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ ఉపేందర్‌రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, దేవాదాయ శాఖ ఉప కమిషనర్ శ్రీనాథరావు తదితరులు పాల్గొన్నారు.

గంగ పుత్రులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

బాలసముద్రం, సెప్టెంబరు 24: గంగ పుత్రులు (బెస్త) అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం హనుమకొండలోని తారా గార్డెన్‌లో 14వ గంగపుత్ర (బెస్త) నిర్మాణ సంస్థ ఎంఏసీ హౌసింగ్ సొసైటీ జనరల్ బాడీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై మాట్లాడారు. గంగ పుత్ర కుటుంబ సభ్యుల భవిష్యత్ కోసం సంఘం అండగా ఉంటుందన్నారు. గంగపుత్ర జాతి అభ్యున్నతి కోసం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. సంఘంలో అందరు రిజిస్ట్రేషన్‌లు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఏ సంఘానికి కూడా లేని 120 ఎకరాల లే అవుట్ గంగపుత్ర నిర్మాణ సంస్థ ఏర్పాటు చేసిందన్నారు. ఈ సమావేశంలో నలుగురు కొత్త సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఎన్నికల అధికారిగా ఇమ్మడి పుల్లయ్య వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో డోలి రాజలింగం, దీటి మల్లయ్య, పారిపెల్లి రాజేందర్, ఎలుగు వెంకటేశ్వర్లు, వీరస్వామి, రాజేష్‌ఖన్నా, శ్రీనివాస్, బయ్య అనిల్, రామ్మూర్తి, జీ సుగుణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్

నకిలీ కరెంటు సామగ్రి విక్రయం

రూ.28లక్షల నకిలీ వైర్లు, స్విచ్‌లు పట్టివేత

వరంగల్ క్రైం, సెప్టెంబరు 24: అక్రమ దందాలకు అడ్డాగా వరంగల్ నగరం మారుతోంది. గంజాయి, మట్కాలాంటి దందాలే కాకుండా కరెంటు పరికరాలు సైతం నకిలీవి విక్రయిస్తుండటం విశేషం. భవన నిర్మాణ రంగంలో వాడే ఎలక్ట్రికల్ వైర్లు, స్విచ్‌లను బ్రాండెడ్ కంపెనీల ముసుగులో నకిలీవి వరంగల్ నగరంలో విక్రయిస్తున్నారు. మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో అండర్ బ్రిడ్జి, శివనగర్ ప్రాంతంలో శ్రీపార్వతీ ఎలక్ట్రికల్స్ యజమాని చౌదరి ధనరావు నకిలీ దందా చేస్తున్నట్లు సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. రూ.28లక్షల 67వేల విలువైన వైర్లు, స్విచ్‌లను స్వాధీనం చేసుకున్నారు. విక్రయిస్తున్న ధనరావును అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణ నిమిత్తం మిల్స్‌కాలనీ పోలీసులకు అప్పగించారు. ఈ విషయాన్ని టాస్క్‌ఫోర్స్ సీఐ రాజు ధ్రువీకరించారు.

వరంగల్, హనుమకొండను ఒకే జిల్లాగా ప్రకటించాలి

జిల్లాల ఏకీకరణ ఉద్యమ కమిటీ చైర్మన్ వెంకటనారాయణ



హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, పింగిళి సంపత్‌రెడ్డి

వడ్డెపల్లి, సెప్టెంబరు 24: వరంగల్, హనుమకొండ జిల్లాలను కలిపి ఒకే జిల్లాగా ప్రకటించాలని వరంగల్, హనుమకొండ జిల్లాల ఏకీకరణ ఉద్యమ కమిటీ చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, కమిటీ సభ్యుడు పింగిళి సంపత్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారతదేశ చరిత్రలో వరంగల్ నగరానికి, కాకతీయ సామ్రాజ్యంలో ఒక ప్రత్యేక స్థానం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధిస్తే వరంగల్ నగరం హైదరాబాద్‌కు సమాంతరంగా ఒక ఆర్థిక, వాణిజ్య, విద్య, వైద్య, ఉపాధి ఉద్యోగాలు కల్పించే కేంద్రంగా మారుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు ఆశించారని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో ఏ ఉమ్మడి జిల్లాను రెండు నుంచి నాలుగు జిల్లాల కంటే ఎక్కువ విభజించలేదని తెలిపారు. వరంగల్ ఉమ్మడి జిల్లాను ఆరు జిల్లాలుగా చేసి ఇక్కడి రాజకీయ చైతన్యం, అభివృద్ధి, భౌగోళిక ఉనికి, నగర స్వరూపాన్ని విధ్వంసం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్, హనుమకొండ జిల్లాలను ఒకే జిల్లాగా చేసి అభివృద్ధికి బాటలు వేయాలని కోరారు. సమావేశంలో జిల్లాల ఏకీకరణ ఉద్యమ కమిటీ సభ్యులు సోమ రామ్మూర్తి, దారం జనార్దన్, కోంద్ర నర్సింగరావు, సోమిడి శ్రీనివాస్, డాక్టర్ మంద వీరస్వామి, ఐతం నాగేష్, చిల్ల రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేయూ ఫార్మసీ కళాశాలలపై కొరడా

కేయూ క్యాంపస్, సెప్టెంబరు 24: కేయూ పరిధిలోని 10 ఫార్మాడీ కళాశాలు, అలాగే మరో 4 బీఫార్మసీ సీట్లలో కోత విధించి వర్సిటీ ఉన్నతాధికారులు కొరడా ఝుళిపించారు. 'ఆంధ్రజ్యోతి'లో మంగళవారం 'అనుమతుల కోసం అడ్డదారులు' అనే శీర్షికతో వచ్చిన కథన కలకలం రేపింది. వర్సిటీ సీడీసీ డీన్ అధికారులు, ఫార్మసీ తనిఖీ అధికారుల నుంచి ప్రత్యేక నివేదికను తెప్పించుకుని సరైన వసతులు లేని కళాశాలలపై చర్యలకు దిగారు. వరంగల్ - హనుమకొండ, ఖమ్మంలోని 10 ఫార్మాడీ, మరో 4 బీఫార్మసీ కళాశాలల్లో గతంలో ఉన్న సీట్లలోనూ కోత విధించింది. ఈ మేరకు వర్సిటీ అధికారులు ఉత్తర్వులు వెలువరించారు.

బీఫార్మసీలో సీట్ల కోత విధించిన కళాశాలివే.. : కాకతీయ యూనివర్సిటీలో పరిధిలో 4 బీఫార్మసీ కళాశాలల్లో గతంలో ఉన్న 100 సీట్లకు బదులుగా ఈ ఏడాది 60 సీట్లకు తగ్గించారు. కోత పడిన కళాశాలల్లో ఖమ్మంలోని మహ్మదీయ కాలేజీ ఆఫ్ ఫార్మసీ, సహస్ర ఫార్మసీ కళాశాల హనుమకొండ, శ్రీ కాలేజీ ఆఫ్ ఫార్మసీ కొత్తగూడెం, శ్రీ కాకతీయ కాలేజీ ఆఫ్ ఫార్మసీ, హనుమకొండలున్నాయి.

పార్మాడీ కళాశాలివే.. : కేయూ పరిధిలో 1 ఫార్మాడీ కళాశాలలపై సీట్లపై వేటు పడింది. వాటిలో నర్సంపేటలోని బాలాజీ పార్మాడీ కాలేజీ, జయముఖి కాలేజీ, సోమిడి నేతాజీ పార్మాడీ కాలేజీ, హనుమకొండ సహస్ర పార్మాడీ కాలేజీ, ఖమ్మంలోని బ్రౌన్స్ ఫార్మాడీ కాలేజీ, మహ్మదీయ ఫార్మాడీ కాలేజీ, ఖమ్మం కాలేజీ ఫార్మాడీ, హనుమకొండ పాత్‌ఫైండర్, శ్రీ శివానీ పార్మాడీ కాలేజీ, ఎస్ఆర్ఆర్ పార్మాడీ కాలేజీలున్నాయి. ఆయా కళాశాలల్లో గతంలో ఉన్న 30సీట్లకు బదులుగా 20 సీట్లకు తగ్గించారు.

జూనియర్ కళాశాలను మంజూరు చేయాలి

పాలకుర్తి, సెప్టెంబరు 24 : నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరి చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ స్మారక భవనంలో మహాసభ సూచిక జెండాను ఆవిష్కరించారు. అనంతరం పాలకుర్తి సీపీఎం పట్టణ శాఖ నూతన కార్యదర్శిగా దుంపల విగ్నేష్ ఎన్నికయ్యాడు. సమావేశంలో మండల కార్యదర్శి మాచెర్ల సారయ్య, చిట్యాల సోమన్న, తెలంగాణ తల్లి ఐలమ్మ ఫౌండేషన్ ప్రధానకార్యదర్శి చిట్యాల మంజుల, కార్యవర్గ సభ్యులు చిట్యాల సంధ్యారాణి, అంజమ్మ, నిఖిల్, రాజు, నాగసాయి ఉన్నారు.

నర్మెట జీపీ తనిఖీ

నర్మెట, సెప్టెంబరు 24 : నర్మెట గ్రామ పంచాయతీని జిల్లా పంచాయతీ అధికారి నాగపూరి స్వరూప మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జీపీ రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో వంద శాతం పన్నులు వసూలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అరవింద్, కార్యదర్శి శ్రీధర్ పాల్గొన్నారు.

అర్హులైనవారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లు

- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ రూరల్, సెప్టెంబరు 24: అర్హులైన లబ్ధిదారులందరికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయిస్తామని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ డబుల్‌బెడ్‌రూం ఇండ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్లను కొందరు వ్యక్తులు ఆక్రమించి గృహ ప్రవేశాలు చేసుకున్నారని, ప్రభుత్వ భూములు కూడా ఆక్రమణలకు గురయ్యాయని, పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో స్వాధీన పరుచుకోవాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 924 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. మరో 414 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా 315 మందికి కేటాయించడం జరిగిందని, ఇంకా 590 మంది లబ్ధిదారులను ఎంపిక చేయాల్సి ఉందన్నారు. అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఆర్‌డీవోలు కొమురయ్య, వెంకన్న, హౌసింగ్ ఈఈ దామోదర్ పాల్గొన్నారు.

- ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమావేశం ..

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కలెక్టర్ రిజ్వాన్ బాషాతో మంగళవారం సమావేశమై నియోజకవర్గం లోని అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ ఘన్‌పూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అధికారులు సహకరించాలన్నారు. ఇంటిగ్రేటెడ్ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి అనుమతులు తీసుకొస్తామని, డిగ్రీ కళాశాల, గిరిజన వసతి గృహం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ భవనాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేయాలన్నారు. చిలుపూరు వెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింత్, ఆర్‌డీవో వెంకన్న, సీపీవో శ్రీనివాస్, పీఆర్‌ఈఈ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

గండిరామవరంలో ఉచిత వైద్య శిబిరం

నర్మెట, సెప్టెంబరు 24 : మండలంలోని గండిరామరం గ్రామంలో మహజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్‌కుమార్ అరుణ నేతృత్వంలో, హ్యాండ్ ఆఫ్ హోప్ సహకారంతో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. గండిరామవరం గ్రామ ప్రజలతో పాటు చూట్టు పక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో హ్యాండ్ హోప్ సంస్థ ఇంచార్జి జయరాజ్, మాజీ సర్పంచ్ శ్వేతకిషన్ పాల్గొన్నారు.

నర్మెట సీఐగా అబ్బయ్య బాధ్యతల స్వీకరణ



నర్మెట, సెప్టెంబరు 24 : నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం. అబ్బయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇక్కడ పనిచేసిన సీఐ సాయిరమణ బదిలీపై దుగ్గొండి సర్కిల్‌కు వెళ్లగా సీసీఎస్ వరంగల్ నుంచి ఎం అబ్బయ్య బదిలీపై నర్మెట సర్కిల్‌కు వచ్చారు. ఈసందర్భంగా సీఐ అబ్బయ్య మాట్లాడుతూ ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం అందించాలని కోరారు.

విద్యార్థి మహాగర్జనను జయప్రదం చేయాలి

బచ్చన్నపేట, సెప్టెంబరు 24: ఈ నెల 27న జరిగే విద్యార్థి మహాగర్జనకు పెద్ద ఎత్తున తరలిరావాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి నెలలు గడిచిపోయినా విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో మండల ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ ఆవిర్భావ దినోత్సవం

జనగామ కల్చరల్, సెప్టెంబరు 24: జిల్లాలో ఘనంగా ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) దినోత్సవం నిర్వహించారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రిన్సిపాల్ ఎ.నర్సయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నూతన విద్యార్థులు ఎన్ఎస్ఎస్‌లో చేరి సమాజ సేవలో పాలుపంచుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు అనగాని శ్రీనివాస్, నవీనరాణి, శ్రీదేవి పాల్గొన్నారు.

‘బాలయేసు’లో నదుల దినోత్సవ ర్యాలీ



దేవరుప్పుల చౌరస్తావద్ద ర్యాలీ నిర్వహిస్తున్న బాలయేసు విద్యార్థులు

దేవరుప్పుల, సెప్టెంబరు 24: మండలకేంద్రంలోని బాలయేసు విద్యార్థులు మంగళవారం ప్రపంచ నదుల దినోత్సవ ర్యాలీ (వరల్డ్ రివర్స్ డే)నిర్వహించారు. ఈసందర్భంగా ఎన్‌సీసీ మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో బాలయేసు పాఠశాల నుంచి దేవరుప్పుల చౌరస్తా వరకు ఎన్‌సీసీ విద్యార్థులు ర్యాలీగా వస్తూ నదుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ నినాదాలు చేస్తూ నదులను సంరక్షించే మార్గాలను వివరించారు. అనంతరం బాలయేసు కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల మనుగడకు నదులు చాలా అవసరమని, నదులను విస్మరించి కాలుష్యం చేసినట్లైతే భవిష్యత్తు తరాలు ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. ఉపాధ్యాయులు ఖాజా, మదన్‌మోహన్, మహేష్ పాల్గొన్నారు.

● స్టేషన్‌ఘన్‌పూర్ : ప్రపంచ నదుల దినోత్సవంలో భాగంగా మండలంలోని ఛాగల్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సీసీ 10వ తెలంగాణ బెటాలియన్ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం గ్రామంలోని చెరువులను, కుంటలను సందర్శించి వాటిలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి ఆర్.శాంతి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నదులను పరిరక్షించడంలో భాగంగా 2005 సంవత్సరం నుంచి ప్రతీ సంవత్సరం సెప్టెంబరు నాల్గవ ఆదివారం ప్రపంచ నదుల దినోత్సవంను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం అంజిరెడ్డి, కొల్లూరు ప్రకాశం, పరమేశ్వరి, విజయకుమారి, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో జాతీయ రహదారుల పాత్ర కీలకం

(5వ పేజీ తరువాయి)

అభివృద్ధి చేయాలని ఎంపీ కావ్య కోరారు. ఎన్‌హెచ్ 563 జగిత్యాల నుంచి కరీంనగర్‌కు, వరంగల్ నుంచి ఖమ్మం వరకు విస్తరించాల్సి ఉందని, అందులో జగిత్యాల నుంచి వరంగల్ వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిలో ఎక్కువ ట్రాఫిక్ ఉందని, పారిశ్రామిక వాణిజ్య వాహనాల రవాణా పెరిగిపోయిందని వివరించారు. ఎన్‌హెచ్ 353లో సీఆర్ నగర్ భూపాలపల్లి నుంచి ఘన్‌పూర్ వరకు బైపా స్ రోడ్డు నిర్మాణం చేపట్టాలన్నారు. కాగా, ఎంపీ కావ్య చెప్పిన విషయాలపై నేష నల్ హైవే రీజనల్ అధికారి శివశంకర్ మాట్లాడుతూ.. నిడిగొండ, ఛాగల్, స్టేషన్ ఘన్‌పూర్, చిన్నపెండ్యాల కరుణాపురంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సెంట్రర్ లైటింగ్‌ను వెంటనే ఏర్పాటు చేస్తామని, దీనికి సంబంధించి వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ స్థల పరిశీలన చేసి వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి బైపాస్ రోడ్డు రూ.660కోట్లతో మంజూరై టెండర్ దశలో ఉందని, వీలైనంత త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. వరంగల్ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గాప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Classifieds

WANTED
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. జీతం: 8000-10000 సం॥ప్ర 8688072125.
AJW-199315

WANTED DRIVER
★ భవాని ఖార గొర్రెకుంటలో పనిచేయడానికి DCM & బొలెరో డ్రైవర్స్ కావాలెను. Phone Call Timings 10 a.m. to 6 p.m. Cell: 8498058893
AJW-5742

COACHING CENTRE
★ ల్యాబ్ టెక్నీషియన్ కోచింగ్ MLT, DMLT, Bsc MLT Vybhavas Academy, Near Vishal Mart, Hunter Road, HNK Class Start 23-09-2024 హాస్టల్ సౌకర్యం కలదు. (Only For Girls). Cell: 9100515104, 9849506062.
AJW-199218

సెక్యూరిటి గార్డ్స్ & సూపర్‌వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్ లోకల్‌లో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్ మరియు సూపర్ వైజర్స్ అర్జెంటుగా కావలెను జీతం. 12,000-14,000. సం॥ప్ర 9000463426.
AJW-199316

బిజినెస్ ఆఫర్
★ నెట్‌వర్క్ లీడర్స్ మంచి అవకాశం. ఎలక్ట్రికల్ వెహికల్స్ 2 వీలర్స్ బుకింగ్ చేస్తూ. టీమ్ వర్క్ ద్వారా డబ్బులు సంపాదించుకునే అవకాశం. లోన్ సదుపాయం కలదు. 9959974159
AJM-12166

సిద్ధివినాయక వాటర్ ప్రూఫింగ్
★ మీ ఇల్లు కారుతుందా ! స్లాబ్ లీకేజీ, గోడ చెమ్మలు, గోడ క్రాకులు, స్లాబ్ పెచ్చులు ఊడిపోతున్న బాత్ రూమ్ లీకేజీలు బ్రాండెడ్ కెమికల్స్‌తో టెక్నికల్‌గా 10 సం.ల గ్యారంటీతో వాటర్ ప్రూఫింగ్ చేయబడును. సంప్ర: 7989775119
AJH-002664

PLOT FOR SALE
★ కోమల్ల టోల్‌గేట్ దగ్గరలో Wgl to Hyd NH-163 కి 2వ బిట్, జనగాం, ఆలేరులలో DTCP వెంచర్ల లో అతి తక్కువ ధరకే ప్లాట్లు అమ్మబడును. స్పాట్ రిజిస్ట్రేషన్. సం॥ప్ర॥ 9493864934.
AJW-5741

PLOTS FOR SALE
★ ములుగురోడ్డుకు దగ్గరలో ఆరేపల్లి NSR ప్రతిమా హాస్పిటల్ పరిసర ప్రాంతాలలో & 30 KM లోపు గల ప్లాట్లు మరియు భూములు కొనబడును మరియు అమ్మబడును. సం.ప్ర॥ 9281141001
AJW-3965

HOUSE FOR SALE
★ ఖాజీపేట, దర్గా దగ్గర, యాదవ నగర్‌లో, గవర్నమెంట్ హై స్కూల్ ప్రక్కన ఇ.నెం. 24-2-83, 4 రూములు గలది. ఉత్తరం రోడ్ ఫేసింగ్ గల ఇల్లు అమ్మబడును. సం॥ప్ర॥ 8332969529.
AJW-199196

TO-LET
★ హన్మకొండ కుమార్‌పల్లి మార్కెట్ జంక్షన్‌లో 30 సం॥ల నుండి మంచి రన్నింగ్‌లో ఉన్న హోల్‌సేల్ జనరల్ స్టోర్ నడిపిన షట్టర్ (475 sft) కిరాయికి ఇవ్వబడును. అనుభవం గలవారికి ప్రాధాన్యత. సం॥ప్ర॥ 9849677313
AJW-199190

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ : నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్.రావు. Cont : 9849145043, 9866584455.
AJW-199320

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ 9985400013 8978510273
వరంగల్ 9985406150 9985408173
జనగామ 9866431354
మహబూబాబాద్ 9985418040
తొర్రూర్ 9985418040
నర్సంపేట 9985418040
భూపాలపల్లి 9985401232
పరకాల 9985401232

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్‌కు, దట్ల వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడిబిటి

బీజేపీని ప్రజలు ఆదరిస్తున్నారు



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నేత లేగ రామ్మోహన్‌రెడ్డి

పాలకుర్తి, సెప్టెంబరు 24 : దేశంలో నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరిస్తున్నారని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర సభ్యత్వ ఇంచార్జీ గోలి మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు లేగ రామ్మోహన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సోమేశ్వరఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి ముఖ్యఅతిథిగా మధుసూదన్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పాలకుర్తి నియోజకవర్గంలో ఇప్పటి వరకు బీజేపీ సభ్యత్వం బాగా పెరిగిందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దుంపల సంపత్, జిల్లా ప్రధాన కార్యదర్శులు చౌడ రమేష్, దుబ్బ రాజశేఖర్, చింత సృజన్, నిరంజన్‌రెడ్డి, సోమన్న, సంకరనేని కోటేశ్వరరావు, పులిగిల్ల ఉపేందర్, పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, సమ్మయ్య చారీ. రవి ఉన్నారు.

పేద ప్రజల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

జనగామ రూరల్, సెప్టెంబరు 24: పేద ప్రజల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని వెంకిర్యాలకు చెందిన అదనూరి దీపికా గుండెకు సంబంధిత వ్యాధితో బాధపడుతుంది. పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం పడగా విషయం తెలుసుకున్న కిరణ్ కుమార్ మానవతా దృక్పథంతో మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మంత్రి చికిత్స కోసం కావల్సిన రూ. 1,50,000 ఎల్‌వోసిని మంజూరు చేయించారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలి

జఫర్‌గడ్, సెప్టెంబరు 24 : మండలంలోని ఆయా గ్రామాల్లో పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ రాధాకృష్ణ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో అభివృద్ధి పనులపై ఆయన మంగళవారం ఆయా శాఖల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులచే సమీక్షా సమావేశం నిర్వహించారు. మండల నూతన ప్రత్యేకాధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి వై.రాధా కృష్ణను ఎంపీడీఓ, మండల పరిషత్, ఉద్యోగ సిబ్బంది, కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది సన్మానించారు. సమావేశంలో ఎంపీడీఓ సుమన్, మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, పీఆర్, ఇరిగేషన్ ఏఈలు, మాజీ ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 24: గురుకుల పాఠశాలల పని వేళలను శాస్త్రీయంగా నిర్వహించాలి టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల పని వేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా ఉండాలని, ఉపాధ్యాయులు ఒత్తిడి లేకుండా పని చేసేటట్లు నిర్ణయించాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాసరావు, సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు.

బుగులు వేంకన్నకు సువర్ణ పుష్పార్చన

చిలుపూర్, సెప్టెంబరు 24 : మండల కేంద్రంలోని చిలుపూర్ గుట్ట బుగులు వెంకన్న దేవాలయంలో సువర్ణ పుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు. ప్రతీ మంగళవారం నిర్వహించే అష్టదళ పాద పద్మారాధన పూజా కార్యక్రమాన్ని పురస్కరించుకుని రూ 40 లక్షల విలువ గల 108 స్వర్ణాలతో (బంగారం) స్వామివారి పాదాలను ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం జిల్లా నలుమూలల నుంచి హాజరైన భక్తుల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ నేతృత్వంలోని పూజారుల బృందం ప్రత్యేక పూజలు జరిపించారు దేవస్థానం మాజీ చైర్మన్, ఆలయ అభివృద్ధి శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు - కిరణ్మయి దంపతులు, దేవాదాయ శాఖ యాదాద్రి భువనగిరి డివిజన్ ఇన్స్‌పెక్టర్ ఎంవీ. విజయలక్ష్మి, ఈవో మోహన్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, విశాల్, రాజశేఖర్, మహేశ్ పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములు పేరును తొలగించొద్దు

జనగామ రూరల్, సెప్టెంబరు 24: తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తే ఊరుకోనేది లేదని ఆర్య వైశ్య మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్‌రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం జనగామ కలెక్టరేట్ ముందు నిరసన వ్యక్తం చేసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ముఖ్య ఉద్దేశ్యంతో 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలుగు విశ్వ విద్యాలయానికి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టాలన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని, కానీ ఆయన్ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరు తొలగించడం సమంజసం కాదన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పార్శి కమల్‌కుమార్, మహంకాళి హరిశ్చంద్ర గుప్తా పాల్గొన్నారు.

ఉత్తమ్ కమిటీని రద్దు చేయాలి

చిలుపూర్, సెప్టెంబరు 24 : ఎస్సీ వర్గీకరణ అమలుపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కమిటీని తక్షణమే రద్దు చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తి డిమాండ్ చేశారు. మంగళవారం చిలుపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ అమలు కోసం సీఎం రేవంత్‌రెడ్డి కమిటీని వేయడం హాస్యాస్పదమన్నారు. ప్రభుత్వం కమిటీని రద్దు చేయని పక్షంలో ఈ నెల 12న మంత్రి ఉత్తమ్ ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి పసుల యాదగిరి, ఉసిల్ల కుమార్, పసుల రమేష్, జిల్లా అధ్యక్షుడు బోగం రాజేందర్, కరుణాకర్, ఎడ్ల రాజమ్మ, తమ్మాలి స్వాతి పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో ముందుండాలి

నర్మెట, సెప్టెంబరు 24 : సభ్యత్వ నమోదులో బీజేపీ ముందుండేలా బీజేపీ కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు రంగు మురళి అన్నారు. మంగళవారం నర్మెట మండలకేంద్రంలో బీజేపీ సభ్యత్వ నమోదు చేయించారు. ఈసందర్భంగా రంగు మురళి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేసి ప్రతి బూత్‌లో 200 సభ్యత్వాలు నమోదు చేయించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాభై లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు, నాయకులు అవినాష్, ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు.

సామాజిక న్యాయవేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాలరాజు

చిలుపూర్, సెప్టెంబరు 24 : సామాజిక న్యాయవేదిక జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, మండలంలోని ఫతేపూర్‌కు చెందిన భానోత్ బాలరాజు నాయక్‌ను నియమించినట్లు న్యాయవేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు యేశబోయిన సాంబయ్య యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాదం గట్టయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా బాలరాజు నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించినందుకు వారికి కృతజతలు తెలిపారు.

ఘనంగా సయ్యద్ యాకుబ్ షావలీ ఉర్సు



ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే ప ల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ రూరల్, సెప్టెంబరు 24: జనగామ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో సయ్యద్ యాకుబ్ షావలీ ఉర్సు ఉత్సవాలను ఉత్సావ నిర్వహకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముతవల్లులు పత్యేక ప్రార్థనలు నిర్వహించి దీపారాధన చేశారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఈ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి దర్గాను దర్శించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకల జమున, మార్కెట్ మాజీ ఛైర్మన్ బల్దె సిద్దిలింగం, కౌన్సిలర్ తాళ్లపల్లి సురేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మద్య నిషేదానికి సహకరించాలి

బచ్చన్నపేట, సెప్టెంబరు 24: మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో మద్యపాన నిషేదానికి ఎక్సైజ్, పోలీస్ అధికారులు సహకరించాలని కోరుతూ మంగళవారం గ్రామ మహిళా ప్రతినిధులు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో బెల్ట్‌షాపుల మూలంగా మద్యం ఏరులై పారుతుందని, అనారోగ్యానికి గురై కుటుంబాలు బజారున పడుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, తహసీల్దార్‌లకు సైతం వినతిపత్రం అందించామని మహిళా ప్రతినిధులు వేములమ్మ, మౌనమ్మ, ఎల్లమ్మ, చంద్రమ్మ, కవిత, మహేశ్వరి, బాలమణి, రేణుక, జ్యోతి, భాగ్య తెలిపారు.

వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ చేయాలి

జనగామ రూరల్, సెప్టెంబరు 24: వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ ప్రక్రియ 90 రోజుల్లో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ అన్నారు. మండ లంలోని శామీర్‌పేట శివారులోని జంతువుల జనన నియంత్రణ(ఏబీసీ) కేంద్రాన్ని మంగళవారం అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ సందర్శించి మాట్లా డారు. జనగామ పట్టణంలోని 30 వార్డుల్లో ఉన్నటు వంటి వీధి కుక్కలను పట్టుకొని త్వరితగతిన స్టెరిలై జేషన్(కుక్కలకు సంతాన నియంత్రణ ఆపరేషన్) చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో దాదాపుగా 1200 వరకు వీధి కుక్కలు ఉన్నాయని, ఈనెల 23 నుండి వీధి కుక్కల జనన నియంత్రణ ప్రక్రియ ప్రారంభమవగా మంగళవారం వరకు 25 వీధి కుక్కలను పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రతి రోజు 15 వీధి కుక్కలను పట్టాలని 90 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. అనంతరం చంపక్‌హిల్‌లో ప్రార ంభానికి సిద్ధంగా ఉన్న మహిళా శక్తి క్యాంటీన్ లోని సిట్టింగ్ గది, వంట గదని పరిశీలించి మెను వివరాలను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీవో వసంత, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాస్, ఎంసీహెచ్ సూపరింటెండెంట్ మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడిగా ప్రమోద్‌కుమార్

జనగామ కల్చరల్, సెప్టెంబరు 24: ఆర్య వైశ్య మహాసభ జనగామ జిల్లా అధ్యక్షునిగా గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో ఎన్నికల అధికారులు అగిరి వెంకటేశ్, ఎన్నికల పర్యవేక్షకులుగా ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో ఆర్య వైశ్య మహాసభ జిల్లా ఎన్నికలు నిర్వహించారు. కార్యక్రమంలో జైన రమేష్, అయితా బుచ్చిబాబు, జొన్నల రాజేశ్వర్, మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, వజ్జూరి గోపయ్య, పోకల లింగయ్య, వజ్జూరి జయహరి, అరుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జీవో 25న రద్దు చేయాలి

పాలకుర్తి, సెప్టెంబరు 24 : పాఠశాల విద్యాసంచాలకులు జారీ చేసిన అశాస్త్రీయమైన జీవో 25ను వెంటనే రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇమ్మడి అశోక్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో అశోక్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో 11 మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, 60 మంది ఉపాధ్యాయులకు ఇద్దరే ఉపాధ్యాయులు కేటాయించాలని పేర్కొనడం అసంబద్ధమైన నిర్ణయం అని అన్నారు. ఇటీవల గ్రేడ్ ఉపాధ్యాయుల బదిలీలలో పాఠశాల విద్యాశాఖ పాటించిన నిబంధనలను కూడా అమలు చేయలేదని విచారం వ్యక్తం చేశారు.

బీరప్ప గొర్రెల పెంపకందారుల సహకార సంఘం కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, సెప్టెంబరు 24: మండల కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో బీరప్ప గొర్రెల పెంపకందారుల ప్రాథమిక సహకార సంఘం కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జిల్లా కో-ఆపరేటివ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ వ్యవహరించారు. అధ్యక్షుడిగా పేర్నె రవి, ఉపాధ్యక్షుడిగా బడితే శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా మరాటి జంప య్య, డైరెక్టర్లుగా వెంకటేష్, నాగరాజు, అనిల్, ద్యావర రాజు, ప్రసాద్, పేర్నె లెనిన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక కార్యక్రమంలో గుండా వెంకటయ్య, మాల్ల యాకయ్య, మాయ రాములు, నర్సింహులు, కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

జనగామ కల్చరల్, సెప్టెంబరు 24: ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ మండలం వడ్లకొండలో గ్రామస్థాయి మహాసభను బొట్టు సూరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభలో వడ్లకొండ-1 గ్రామ కార్యదర్శిగా కాస జగన్, వడ్లకొండ-2 కార్యదర్శిగా మద్దోజు రామచొక్కం ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పొత్కనూరి ఉపేందర్, దండబోయిన సికిందర్, సత్తయ్య, ఆరెల్ల సిద్దయ్య, పేరబోయిన కొమురయ్య, యాదగిరి, సట్ల ఉప్పలయ్య పాల్గొన్నారు.

రక్తహీనత నివారణకు పోషకాహారం మేలు

లింగాలఘణపురం, సెప్టెంబరు24: సాధారణంగా ఎదురయ్యే రక్తహీనత సమస్య నివారణకు పోషకాహారం ఎంతో మేలు చేస్తుందని లింగాలఘణపురం ఎంపీడీవో జలందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పోషణ్ మాసోత్సవం సందర్భంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండల స్థాయి కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఏసీడీపీవో సత్యవతి, మెడికల్ ఆఫీసర్ రవితే జ మాట్లాడుతూ పోషకవిలువలతో కూడిన ఆహారం ఆరోగ్యానికి, శరీర దృఢత్వానికి దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, పుష్ప, ఆయుష్ డాక్టర్ నిహారికతో పాటుగా మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

స్టేషన్‌ఘన్‌పూర్, సెప్టెంబరు 24: మండలంలోని తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన అలుగోజు లక్ష్మి(63) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందగా విషయం తెలుసుకున్న రైసు మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న మృతురాలి ఇంటిని సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి రూ 12,600 ఆర్థిక సాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మంతెన ఇంద్రసేనారెడ్డి, నాయకులు దుంపల పద్మారెడ్డి, లింగారెడ్డి, గాదె చంద్రయ్య, చుక్క రమేష్, రాజు, రాజేంద్రప్రసాద్, గాదె అనిల్, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పరామర్శ

జనగామ రూరల్, సెప్టెంబరు 24: జనగామ పట్టణానికి చెందిన సీపీఎం నాయకుడు బొట్ల చిన్న శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. బొట్ల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఆయన వెంట మునిసిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, తాళ్ల సురేష్‌రెడ్డి, ముస్త్యాల దయాకర్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ బాల్దె సిద్దిలింగం, నాయకులు గుర్రం నాగరాజు, ఉడుగుల నర్సింహులు తదితరులు ఉన్నారు.

జనగామలో మోస్తరు వర్షం

జనగామ రూరల్, సెప్టెంబరు 24: జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షం కురిసింది. మంగళవారం మధ్యాహ్నం ప్రారంభమైన ముసురు ఒక్కసారి భారీ స్థాయికి చేరుకుంది. కాగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో అప్పటికప్పుడే మబ్బులు కమ్మి వర్షం కురియసాగింది. వర్షంతో జనగామ పట్టణం లోని రోడ్లు జలమ యమయ్యాయి. జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి. దేవరుప్పులలో 96.8 మి.మీ, లింగాలఘణపురం 18, కొడకండ్ల 15.8, జనగామ 11.5, వడ్లకొండ 6.0, పాలకుర్తి 5.3 వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

దేవరుప్పులలో భారీ వర్షం

దేవరుప్పుల, సెప్టెంబరు 24: మండలకేంద్రమైన దేవరుప్పులతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమైన వర్షం గంట పాటు కుండపోత పోసింది. గంటన్నరపాటు వెసులుబాటు ఇచ్చి మళ్లీ 3.30నిముషాలకు ప్రారంభమై సాయంత్రం 6.30వరకు కుమ్మరించింది. దీంతో దేవరుప్పులలో 96.8 మిల్లీ మీటర్లు, కోలుకొండలో 15.8మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. మురికి కాలువలు నిండి రోడ్లపై నీరు ప్రవహించింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

పోషణ మాసోత్సవాల లక్ష్యం నెరవేరాలి

బచ్చన్నపేట, సెప్టెంబరు 24: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాల లక్ష్యం నెరవేరేలా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందని జడ్పీ సీఈవో సరిత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్త్రీశక్తి భవనంలో మండల స్థాయి పోషణ మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు శ్రీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసనలు చేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామారావునాయక్, ఎంపీడీవో మల్లిఖార్జున్, సీడీపీవో రమాదేవి, మెడికల్ ఆఫీసర్ సృజన, ఏపీఎం నాగేశ్వర్‌రావులు పాల్గొన్నారు. కాగా శ్రీమంతాలు నిర్వహించిన 30 మంది గర్భిణులకు సామాజిక సేవకులు కొండి వెంకట్‌రెడ్డి చీరెలు బహుమతిగా అందించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో సరిత